# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 28 | బుధవారం 29-01-2025 | పేజీలు : 12 | వెల-6







# డబ్బంటే చేదా?

అమరావతి చీఫ్ బ్యూరో పల్లె వెలుగు

ఏకంగా రూ.7,733 కోట్ల వ్యాట్ బకాయి

ఏడేళ్లుగా వాణిజ్య పన్నుల శాఖ తాత్సారం

అందులో కొంత వసూలు చేసినా..

రాష్ట్ర సంక్షేమానికీ, అభివృద్ధికీ ఆసరా

జీఎస్టీకి మారినప్పటి వ్యాట్, సీఎస్టీ బకాయిలివీ

దేశంలోని మిగిలిన రాష్ట్రాలన్నీ ఓటీఎస్ బాట

కానీ, ఏపీలో ఆ ఊసే లేదు

20% వసూలుచేసినా 1,546 కోట్లు ఖజానాకు

వందలు కాదు వేలూ కాదు... రూ.7,733 కోట్ల బకాయిలు ఏడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారంగా పరిణమిస్తున్నాయి. దేశమంతా వ్యాల్యూయాడెడ్ ట్యాక్స్(వ్యాట్) నుంచి గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్‌కు (జీఎస్టీ) మారిన సమయంలో ఏపీలో వ్యాట్, సెంట్రల్ సేల్స్ ట్యాక్స్(సీఎస్టీ) తదితర పన్నుల బకాయిలు సుమారు రూ.10 వేల కోట్లు పైచిలుకు ఉండేవి. అందులో నుంచి సుమారు రూ.3 వేల కోట్ల వరకు వసూలు చేసినా ఇంకా సుమారు రూ.7, 733 కోట్ల బకాయిలు అలాగే ఉండిపోయాయి. దేశంలోని మిగిలిన రాష్ట్రాలు ఈ బకాయిల భారాన్ని తగ్గించుకుని ఎంతో కొంత ఆదాయాన్ని ఆర్జించేందుకు వన్ టైం సెటిల్‌మెంట్(ఓటీఎస్) స్కీమ్‌ను అమలు చేశాయి. ఉత్తరాది రాష్ట్రాలు ముందుగా ఓటీఎసను అమలు చేసి ఆదాయాన్ని రాబట్టుకోగా, ఆలస్యంగా కళ్లు తెరిచిన మన దక్షిణాది రాష్ట్రాలు గడిచిన రెండేళ్లలో ఓటీఎసను అమలు చేసి బకాయిల భారాన్ని తగ్గించుకు న్నాయి. ఆంధ్రప్రదేశ్ మాత్రం ఆ దిశగానే ఆలోచనే చేయడం లేదు. దేశవ్యాప్తంగా వ్యాపారవర్గాలపై పరోక్ష పన్నుల భారం తగ్గించేందుకు, వస్తువులు, సేవలు... రెండింటిపైనా ఏకీక ృత పన్ను విధించేందుకు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తీసుకొచ్చింది. 2017 జూలైలో జీఎస్టీ అమల్లోకి వచ్చింది.

-మిగతా2లో



# ఏపీ నుంచే పెద్దల సభకు?

## హాట్‌టాపిక్‌గా చిరంజీవి రీ ఎంట్రీ

## విజయసాయి ప్లేస్‌ను మెగాస్టార్‌తో భర్తీ చేస్తారని ప్రచారం

రాజ్యసభలో బలం పెంచుకునేందుకే ఎన్డీఏ పావులు

చిరంజీవికి సముచిత గౌరవం

ఇస్తామని గతంలో చెప్పిన కిషన్ రెడ్డి


తమ్ముడి పార్టీ నుంచి పెద్దల సభకు వెళ్తారా?

బీజేపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తారా..?

రేసులో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి కూడా!

మెగాస్టార్ చిరంజీవి రాజ్యసభలో అడుగు పెట్టడం దాదాపు ఖాయమైపోయిందనే ప్రచారం ఊపందుకుంది. వైసీపీకి చెందిన ఎంపీ విజయసాయి రెడ్డి రాజీనామాతో ఏపీలో రాజ్యసభ స్థానానికి ఖాళీ ఏర్పడింది. రాజకీయాల్లో ఉండనని, వ్యవసాయం చేసుకుంటానని విజయసాయిరెడ్డి ప్రకటించారు. ఈ స్థానానికి త్వరలోనే నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఇక్కడి నుంచి చిరంజీవిని బరిలోకి దించే అవకాశం ఉంది.

# 'నాడు-నేడు'.. ఫలితం మోడు!




జగన్ హయాంలో పాఠశాలల బాగు ఉత్తుత్తే

వైసీపీ పాలనలో విద్యా ప్రమాణాలు హుళక్కే

అక్షరాలు, అంకెలూ గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు

పాఠశాలల్లో తగ్గిన విద్యార్థుల హాజరు శాతం

మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలూ కరువే


2018లో మెరుగ్గా ప్రమాణాలు.. 2024 నాటికి క్షీణత

జాతీయ సర్వే సంస్థ అసర్ నివేదికలో వెల్లడి

జగన్ హయాంలో 'నాడు-నేడు' పేరిట ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చేశామని, ఇంగ్లిష్ మీడియంతో విద్యాప్రమాణాలను మెరుగుపరిచి సర్కారీ స్కూళ్లను ఉద్ధరించేశామని చేసిన ఆరాటేం హుళక్కేనని తేలిపోయింది. రూ.వందల కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించినట్టు లెక్కలు చెప్పినా.. ప్రభుత్వ బడుల్లో కనీస సౌకర్యాలను కూడా కల్పించలేదన్న విషయం తేటతెల్లమైంది. విద్యార్థులకు మెరుగైన బోధన అంటూ.. ఐబీ, సీబీఎస్ఈ పాఠ్యాంశాలను ప్రవేశ పెట్టామంటూ చేసిన ప్రకటనల్లోనూ పసలేదని స్పష్టమైంది. గత ఐదేళ్లలో విద్యాప్రమాణాలు నానాటికీ తీసికట్టుగా మారాయని, విద్యార్థులు కనీసం అంకెలు, అక్షరాలను కూడా గుర్తించ లేనిస్థితికి దిగజారారని జాతీయ సర్వే సంస్థ 'అసర్' కుండబద్దలు కొట్టింది. తాజాగా విడుదల చేసిన అసర్ నివేదికలో జగన్ హయాంలో చేపట్టిన నాడు-నేడు ఫలితం ఒట్టి మోడేనని తేలిపోయింది. అసర్ నివేదికలో 2018, 2022, 2024 సంవత్సరాల్లో విద్యా ప్రమాణాలు, పాఠశాలల్లో సౌకర్యాల గురించి వివరణాత్మకంగా పేర్కొంది. 2018లో మెరుగ్గా ఉన్న అనేక ప్రమాణాలు.. 2024నాటికి క్షీణించాయని వివరించింది.

-మిగతా2లో

# 'బనకచర్ల' సాధనే లక్ష్యం!



## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం దక్కేలా చూడండి

## టీడీపీ ఎంపీలకు చంద్రబాబు సూచన

అమరావతి ప్రతినిధి పల్లె వెలుగు

పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర సాయం సాధించడం టీడీపీ ఎంపీల లక్ష్యంగా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాబోయే కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం దక్కేలా చూడాలని వారికి సూచించారు. మంగళవారం సాయంత్రం ఆయన ఇక్కడ తన నివాసంలో పార్టీ ఎంపీలతో సుమారు మూడు గంటలపాటు సమావేశమై పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సూచనలు, సలహాలు ఇచ్చారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు లావు శ్రీక ృష?దేవరాయలు, పార్లమెంటు సభ్యులు హాజరయ్యారు. పోర్టులు, కొత్త జాతీయ రహదారులు, విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులు సాధించడానికి గట్టి ప్రయత్నం చేయాలని చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 'పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రం దశ, దిశ వేగంగా మారిపోతాయి. సముద్రంలో వ ృథాగా కలుస్తున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడానికి మనం దీనిని చేపడుతున్నాం. దీనిని సాధించడం మన లక్ష్యంగా ఉండాలి. నడికుడి-శ్రీకాళహస్తి, రేణిగుంట-గూడూరు, కోటిపల్లి-నరసాపురం, కడప- బెంగళూరు రైల్వే లైన్లు త్వరగా పూర్తయ్యేలా రైల్వే శాఖ నుంచి నిధులు సాధించాలి' అని తెలిపారు.

-మిగతా2లో

# ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీకి కోర్టులో ఊరట




లోక్ సభ ఎన్నికలకు ముందు అతిశీ తీవ్ర ఆరోపణలు

బీజేపీలో చేరకుంటే ఈడీ అరెస్ట్ చేస్తుందని కాషాయ నేతలు చెప్పారన్న అతిశీ

ఈ వ్యాఖ్యలపై పరువు నష్టం పిటిషన్ దాఖలు చేసిన బీజేపీ నేత

ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీకి ఊరట లభించింది. బీజేపీ దాఖలు చేసిన పరువు నష్టం పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది. గత లోక్ సభ ఎన్నికలకు

-మిగతా2లో

# మైనర్ ను గర్భవతిని చేసిన యువకుడు..

## రూ. 5 లక్షలకు పెద్దమనుషుల సెటిల్మెంట్

నల్గొండ జిల్లాలో అమానవీయ ఘటన

పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన యువకుడు

కోర్టులో విచారణ జరుగుతుండగా పెద్ద మనుషులతో రాజీ యత్నం

2లో



# డబ్బంటే చేదా?

అప్పటి వరకు అమల్లో ఉన్న వ్యాట్, సీఎస్టీ తదితర పన్నుల స్థానంలో జీఎస్టీని ప్రవేశపెట్టారు. నిరీ?త సమయాన్ని ఇచ్చి వ్యాపారులందరూ పాత పన్నుల బకాయిలు కట్టేసి, జీఎస్టీకి మారాలని కోరారు. కానీ చాలా మంది వ్యాపారులు వ్యాట్ తదితర పన్నుల బకాయిలను కట్టలేదు.

దీంతో అసలుపై పెనాల్టీలు, వడ్డీలు కలిపి ప్రస్తుతం రూ.7,733 కోట్ల బకాయిలు ఉండిపోయాయి. ఏళ్లు గడుస్తున్నా ఈ బకాయిల కొండను వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కరిగించలేకపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 వాణిజ్యపన్నుల డివిజన్లు ఉండగా, విశాఖపట్నంలోని రెండు డివిజన్లలో అత్యధికంగా రూ.2,073 కోట్ల బకాయిలు ఉన్నాయి.

**దేశమంతా ఓటీఎస్ బాట..** వ్యాట్ బకాయిలను వసూలు చేసేందుకు దేశంలోని దాదాపుగా అన్ని రాష్ట్రాలు వన్‌టైం సెటిల్‌మెంట్‌ను అమలు చేశాయి. బకాయిలను వీలైనంత వరకు వదిలించుకున్నాయి. అంతెందుకు.. పొరుగునే ఉన్న తెలంగాణ ప్రభుత్వం 2022లో వన్‌టైం సెటిల్‌మెంట్ అమలు చేస్తూ జీవో ఇచ్చింది. చాలా రాష్ట్రాలు కనిష'ంగా 15 శాతం నుంచి 20 శాతం వరకు ఓటీఎసను అనుమతించాయి. మహారాష్ట్ర మాత్రం 30 శాతం, తెలంగాణ 40 శాతం అమలు చేశాయి.

**మీనమేషాలు ఎందుకో...!** ఏపీలో ప్రస్తుతం వ్యాట్ తదితర పన్ను బకాయిల్లో నాన్‌కలెక్టబుల్ బకాయి (కోర్టుల్లో కేసులు ఉన్నవి) మొత్తం రూ.5262 కోట్లు కాగా, కలెక్టబుల్ బకాయి (ఎలాంటి వివాదం లేకుండా వసూలు చేయదగ్గవి) రూ.2471 కోట్లు ఉన్నాయి. ఈ పరిస్థితికి వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారులే కారణమని చెబుతున్నారు. కిందిస్థాయి ఉద్యోగులను వేధించేందుకు ఈ బకాయిలను సాకుగా చూపుతున్నారు. ఓటీఎస్ విషయమై చాలాసార్లు ప్రతిపాదనలు తయారైనా ఉన్నతాధికారులే వాటిని కార్యరూపం దాల్చకుండా చేస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. 2024 జనవరిలో వాణిజ్యపన్నుల శాఖ అధికారులు జిల్లాలవారీగా సమావేశాలు నిర్వహించారు. ఓటీఎస్ అమలు సాధ్యాసాధ్యాలను వ్యాపారులతో చర్చించారు. అందరి అంగీకారం తీసుకుని చివరి నిమిషంలో ఎందుకనో ఈ విధానాన్ని అమలు చేయకుండా చేతులెత్తేశారు. ఓటీఎసను 20శాతంగా ఖరారుచేసి వసూలు చేసినా సుమారు రూ.1,546కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అవి చేతిలో ఉంటే రాష్ట్ర సంక్షేమానికీ, అభివ ృద్ధి పనులకూ ఎంతోకొంత ఆసరాగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

## 'బనకచర్ల' సాధనే లక్ష్యం!

### చాలా ప్రాజెక్టులకు కేంద్ర సాయం..

బడ్జెట్‌కు ముందే కేంద్రం చాలా ప్రాజెక్టులకు రాష్ట్రానికి సాయం చేసిందని చంద్రబాబు ప్రశంసించారు. విశాఖ ఉక్కు కర్మాగారం కోసం రూ.11,500 కోట్లతో ప్యాకేజీ, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ కోసం రూ.14 వేల కోట్లు, రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు, పోలవరం మొదటి దశ నిర్మాణానికి రూ.12 వేల కోట్లు, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్లకు రూ.5 వేల కోట్లు కేటాయించడానికి ముందుకిచ్చింది' అని గుర్తుచేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఘోరంగా దెబ్బ తిందని.. ఈ సమయంలో రాష్ట్రం నిలదొక్కుకోవడానికి కేంద్రం సహాయం అవసరమని ప్రతి సందర్భంలో గుర్తు చేయాలని కోరారు. విభజన చట్టంలో అంశాలు ఇంకా కొన్నిటిని కేంద్రం పరిష్కరించాల్సి ఉందన్నారు. రాష్ట్రం రూపొందించిన పాలసీలను ఎంపీలు బాగా అధ్యయనం చేయాలని సూచించారు. విదేశాల్లో ఉన్న పాలసీలు, ప్రాజెక్టులపైనా అవగాహన పెంచుకుని రాష్ట్రానికి సమాచారమివ్వాలన్నారు. కంపెనీలు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎసఆర్) నిధులను ఖర్చు చేసే సమయంలో వాటిపై జీఎస్టీ పడకుండా చూడాలని పెమ్మసాని కోరగా సీఎం సానుకూలంగా స్పందించారు.

**వక్ఫ్ బిల్లుపై చర్చ** కేంద్రం ప్రవేశపెట్టబోతున్న వక్ఫ్ బిల్లుపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. టీడీపీ కోరడం వల్లే దీనిని సెలెక్ట్ కమిటీకి పంపారని, సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)లో విస్త ృత చర్చకు అవకాశం కలిగిందని క ృష?దేవరాయలు చెప్పారు. ఈ బిల్లుకు 14 సవరణలు ఆమోదించగా అందులో 4 టీడీపీ పెట్టినవేనని తెలిపారు. ఇందులో ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని ఒకరిద్దరు ఎంపీలు చెప్పగా.. బిల్లు చర్చకు వచ్చే సమయంలో వాటిపై ఏం చేయాలో ఆలోచిద్దామని బాబు బదులిచ్చారు. ఒకే దేశం- ఒకే ఎన్నికకు సంబంధించిన బిల్లు ఈసారి సమావేశాల్లో రాకపోవచ్చని ఎంపీలు అభిప్రాయపడ్డారు. దీని విధి విధానాలేంటో లోతుగా అధ్యయనం చేయాలని, భవిష్యత్‌లో రాబోయే సమస్యలను ఇప్పుడే అంచనా వేయకపోతే తర్వాత చాలా తలనొప్పులు వస్తాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**ఎమ్మెల్యేలపై వదిలేయొద్దు..** ఎంపీలు తమ నియోజకవర్గాల్లో విస్త ృతంగా పర్యటించాలని, ఎమ్మెల్యేలపై వదిలేసి ఊరుకోవద్దని సీఎం సూచించారు. 'కొన్ని చోట్ల ఎమ్మెల్యేలు మీరు రావడానికి అభ్యంతరపెడతారు. అయినా ఎంపీలుగా మీ విధి నిర్వర్తించాల్సిందే. ఎమ్మెల్యేలతో సమన్వయం పెంచుకోండి. ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదనలు తయారు చేసే సమయంలో వారి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోండి' అని చెప్పారు. పార్లమెంటులో టీడీపీ ఎంపీల పనితీరును ఆయన ప్రశంసించారు. మన ఎంపీల హాజరు జాతీయ సగటు కంటే అధికంగా ఉందన్నారు. ప్రశ్నలు అడగడంలో జాతీయ సగటు 9 ఉంటే టీడీపీ ఎంపీలు 23 శాతంలో ఉన్నారని తెలిపారు. ఇదే పనితీరు ఇక ముందు కూడా చూపించాలని, కింది స్థాయి సమస్యలను పార్లమెంటులో సమర్థంగా లేవనెత్తాలని సూచించారు. సమావేశంలో మంత్రి లోకేశ్ కూడా పాల్గొన్నారు.

### బడ్జెట్‌లో మెరుగైన కేటాయింపులు: కేశినేని చిన్ని

డబుల్ ఇంజిన్ సర్కార్ తోడ్పాటుతో ఈసారి బడ్జెట్‌లో ఏపీకి మెరుగైన కేటాయింపులు ఖాయంగా ఉంటాయని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఆశాభావం వ్యక్తం చేశారు. టీడీపీపీ సమావేశానికి హాజరయ్యే ముందు పలువురు ఎంపీలు విలేకరులతో మాట్లాడారు. చిన్ని మాట్లాడుతూ.. ఇప్పటికే సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపాదనలు అందజేశారని తెలిపారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ.. ఏడు వెనుకబడిన జిల్లాలకు సాయం, స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ, అమరావతి, పోలవరానికి నిధులు ఈ ఏడు నెలల్లో తెచ్చామన్నారు. కళ్లుండీ చూడలేని వైసీపీ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.

## 'నాడు-నేడు'.. ఫలితం మోడు!

ముఖ్యంగా 6-14 ఏళ్ల పిల్లల హాజరు శాతం తగ్గిందని, పాఠశాలల్లో కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు, తాగునీటి వసతి కూడా లేకుండా పోయాయని వెల్లడించింది.

**జాతీయ సర్వే సంస్థ అసర్ నివేదికలోని ముఖ్యాంశాలు**

6-14 ఏళ్ల చిన్నారుల హాజరుశాతం 2018లో 63.2 ఉండగా 2024లో 61.8 శాతానికి తగ్గింది.

ప్రభుత్వ స్కూళ్లలో మూడో తరగతిలో ఉండి రెండో తరగతి పుస్తకాలు చదవడం వచ్చిన విద్యార్థులు 2018లో 22.6 శాతం ఉండగా, 2022లో 10.5 శాతం, 2024లో 14.7 శాతానికి తగ్గారు. మూడో తరగతి చదువుతూ కనీసం తీసివేతలు చేయడం వచ్చిన విద్యార్థులు 2018లో 34.1 శాతం ఉండగా, 2022లో 29.2 శాతానికి తగ్గారు.

ఐదో తరగతి చదువుతూ రెండో తరగతి పుస్తకాలు చదవడం వచ్చిన వాళ్లు 2018లో 57.1 శాతం ఉండగా, 2022లో 37.9 శాతం, 2024లో 37.5 శాతానికి తగ్గారు. ఐదో తరగతి చదువుతూ భాగహారాలు చేయడం వచ్చిన విద్యార్థులు 2018లో 36.7 శాతం ఉండగా, 2022లో 27.3 శాతం, 2024లో 35.1 శాతానికి తగ్గారు.

ఎనిమిదో తరగతి చదువుతూ రెండో తరగతి పుస్తకాలు చదవడం వచ్చిన వారు 2018లో 78.6 శాతం ఉండగా, 2024లో 53 శాతానికి తగ్గారు.

తాగునీటి సౌకర్యం ఉన్న ప్రభుత్వ స్కూళ్లు 2018లో 58.1 శాతం ఉండగా, 2024 నాటికి 55.9 శాతానికి తగ్గాయి. మరుగుదొడ్డి సౌకర్యం ఉన్న స్కూళ్లు 2018లో 86.4 శాతం ఉండగా, 2024లో 78.4 శాతానికి తగ్గాయి.బాలికల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు ఉన్న స్కూళ్లు 2018లో 81.1 శాతం ఉండగా, 2024లో 77.2 శాతానికి తగ్గాయి.

పాఠశాలల్లో ఆఫీసులు, స్టోర్ రూం సౌకర్యాలు 2018లో 58.6 శాతం ఉండగా, 2024లో 51.4 శాతానికి తగ్గాయి. లైబ్రరీలో పుస్తకాలు అందుబాటులో ఉన్న స్కూళ్లు 2018లో 91 శాతం ఉండగా, 2024లో 83.8 శాతంగా ఉంది.

2018లో కంప్యూటర్లు అందుబాటులో ఉన్న స్కూళ్లు 22.6 శాతం ఉండగా, 2024 నాటికి 19.2 శాతానికి తగ్గాయి. 2024లో 6-14 ఏళ్ల వారు ప్రభుత్వ స్కూళ్లలో 61.8 శాతం, ప్రైవేట్ స్కూళ్లలో 37.9 శాతం చేరారు.

1-5, 6-8 తరగతి ఎన్‌రోల్‌మెంట్ ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గింది. 2018లో 1-5 తరగతి అబ్బాయిలు 55.4 శాతం, అమ్మాయిలు 63.4 శాతం ఎన్‌రోల్ అవ్వగా, 2024లో అబ్బాయిలు 54.5 శాతానికి, అమ్మాయిలు 62.2 శాతానికి తగ్గిపోయారు.

6-8వ తరగతి పిల్లల ఎన్‌రోల్‌మెంట్ కూడా 2018తో పోలిస్తే 2024 నాటికి తగ్గిపోయింది. ఈ విభాగంలో 2018లో అబ్బాయిలు 68.7 శాతం, అమ్మాయిలు 70.2 శాతం ఎన్‌రోల్ అయ్యారు. 2024 నాటికి అబ్బాయిల శాతం 64.1 శాతానికి, అమ్మాయిల శాతం 67.1 శాతానికి తగ్గిపోయింది.

2024లో అన్ని పాఠశాలలను పరిశీలిస్తే 7, 8 తరగతులు చదివే పిల్లలు కనీసం అక్షరం కూడా చదవలేని స్థితిలో 2.2 శాతం మంది, అక్షరాలు చదవగలిగిన వాళ్లు 6.2 శాతం మంది ఉన్నారు. పదాలు చదవగలిగిన వాళ్లు ఏడో తరగతిలో 12.5 శాతం మంది, ఎనిమిదో తరగతిలో 10.7 శాతం మంది ఉన్నారు. ఈ తరగతుల్లో ఉన్న పిల్లల్లో ఒకటో తరగతి, రెండో తరగతి పాఠ్యపుస్తకాలు చదవగలిగిన వాళ్లు 50 శాతం ఉన్నారు. 14 ఏళ్ల వయసు గల వారిలో 69.7 శాతం పిల్లలు డిజిటల్ టాస్కులు చేస్తుంటే, 86.8 శాతం మంది స్మార్ట్‌ఫోన్లు వినియోగిస్తున్నారు.

2024లో 3వ తరగతి చదువుతున్న పిల్లల్లో 3.2 శాతం మంది కనీసం అంకెలను కూడా గుర్తించలేకపోయారు. ఆరో తరగతి చదువుతూ అంకెలను గుర్తించలేని పిల్లలు 2.6 శాతం మంది ఉన్నారు. 2024లో ఐదో తరగతి చదువుతూ భాగహారం చేయలేని పిల్లలు 22.6 శాతం మంది, ఎనిమిదో తరగతి చదువుతూ భాగహారం చేయలేని విద్యార్థులు 42.8 శాతం మంది ఉన్నారు.

## బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి.



నందికొట్కూరు జనవరి 28పల్లె వెలుగు నందికొట్కూరు పట్టణానికి చెందిన బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి పై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడడం, గాయపరచడం హేయమైన చర్యని దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు గోకారి, ఎస్సీ ఎస్టీ డివిఎంసి లింగాల స్వాములు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోనే స్థానిక అంబేద్కర్ విగ్రహం చెంత జాతీయ బీసీ సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు గోకారి, అర్బన్ నాయకులు విజయుడు ఆధ్వర్యంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి పై జరిగిన దాడిని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రజల సంక్షేమ కోసం క ృషి చేసిన నాయకుని పై దాడి చేయడం విమర్శించారు. వ్యక్తిగత కారణాలతో పదేపదే దాడి చేయడం వెనక కుట్ర కోణం దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వెంకటస్వామి, శేషన్న,విక్రాంత్ అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పగిరాల మండల అధ్యక్షుడు బలరాముడు, బీసీ సంఘం నాయకులు దను, శ్రీనివాసులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నియోజవర్గ సమన్వయకర్త కె.వి రమణ మాదిగ కు ఘన సన్మానం.

నందికొట్కూర్ జనవరి 28( పల్లె వెలుగు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక ృష? మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి కర్నూలు జిల్లాల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నియోజవర్గ ఇన్చార్జిల ఎంపిక నేపథ్యంలో గత రెండు రోజుల క్రితం జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కే.వి.రమణ మాదిగ ను నందికొట్కూరు నియోజవర్గ సమన్వయకర్తగా ఎంపిక చేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ప్రేమ్ రాజు మాదిగ, విజ్జి మాదిగలు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాయల్ ఫంక్షన్ హాల్ నందు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ప్రేమ్ రాజు మాదిగ విజ్జి మాదిగల ఆధ్వర్యంలో నియోజవర్గ కోఆర్డినేటర్ గా నియమితులైన కెవి రమణ మాదిగ కు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం నందికొట్కూరు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు పగడం నాగరాజును, పట్టణ అధ్యక్షులు ఏసన్న మాదిగ లను మరియు కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కళాకర్ వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు బుల్లవరం రాముడు మాదిగ, రామక ృష? మాదిగ, మిద్తూరు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాదిగ, నందికొట్కూరు మండల గౌరవ అధ్యక్షులు బోల్లెద్దుల విక్రమ్ మాదిగ ఏబీయం పాలెం మహేష్, నాగేశ్వరరావు, పట్టణ ఉపాధ్యక్షులు అశోక్, ప్రచార కార్యదర్శి రాము,సగ్గేలా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




## ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

KVB Karur Vysya Bank

ఆళ్ళగడ్డ బ్రాంచ్,టీ,బి,రోడ్ ఆళ్ళగడ్డ, నంద్యాల జిల్లా , ఫోన్: 08519222777

### బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం తేది **14-02-2025** అనగా **శుక్రవారం సాయంత్రం 4.00 గం:లకు** మా బ్రాంచ్ ఆవరణలో వేలం వేసి బాకీ వసూలు చేయబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది

షరతులు నిబంధనలు : 1) వేలంలో పాల్గొనదలచినవారు **రూ. 30,000(అక్షరాల ముప్పైవేల రూపాయాలు మాత్రమే ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను**.

2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదే రోజు చెల్లించి ఆభరణములు పొందవలెను 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారీ పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనె వేలం షరతులు మార్చుకొనుటకు గానీ,వాయిదా చేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్‌కార్డ్ కాఫీని గానీ, పాన్‌కార్డ్ కాఫీని జతచేయవలెను. 6) ఈ కాత దారులలో ఎవరైనను మరణించిన యెడల వారీ వారసులకు ఈ ప్రకటన పూర్వకముగ తెలియ పరచినట్లుగా బావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించిన వారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదిలోగా సొమ్ము చెల్లించవలెను.

8) జి.ఎస్.టి.వర్తించును.

| వ. నెం | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | ఖాతా నెం. | తీసుకున్న రుణము మొత్తము | బంగారంబరువు గ్రా:లో |
|---|---|---|---|---|
| 4 | వేముల నాగార్జున,తండ్రి:చలపతి, డోర్ నెం.2-1-63,బిసి కాలనీ,ఆర్.కృష్ణాపురం, ఆళ్ళగడ్డ మండలం | 48939520 00041092 | 1,65,000 రూ. | 59.70 |

తేది 14-02-2025 ప్రదేశం : ఆళ్ళగడ్డ సం:- బ్రాంచ్ మేనేజర్,ది కరూర్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్ ఆళ్ళగడ్డ బ్రాంచ్



## PUBLIC NOTICE

This is to inform that Bharat Petroleum Corporation Limited (BPCL) is proposing to establish a Retail Outlet at Survey Nos. 305/B2, LPM NO.2490, Vemugodu Village, Gonegandla Mandal, Kurnool District, Andhra Pradesh on site admeasuring Ac. 0.50 Cents, bounded on the North By : Kodumur – Yemmiganur Road, South By : Land belongs to Janaki Mruthyunjaya, East by : Land belongs to Janaki Mruthyunjaya,West by : J.Naga Malleswara kumarlandfor which land is being taken on lease from Shri Janaki Mruthyunjaya S/o Janaki Rampappa,resident at Somisetty Nagar,Kurnool City, Kurnool District, AP.

If any person or entity (organized or inorganised) is having any right or claim in any manner over the said property, the same may be intimated to the undersigned at the below mentioned address along with relevant and necessary title documents to support their claim within 7 days from today.

**For contact:**

**Territory Manager (Retail), Nellore**
**Bharat Petroleum Corporation Limited**
**26-3-171/1, B.V. Nagar, Mini Bypass Road,**
**Nellore City-5824004, SPSR Nellore District, AP**

**Date: 29.01.2025**
**Place: Nellore City**


## ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీకి కోర్టులో ఊరట

ముందు బీజేపీపై అతిశీ తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీలో చేరకుంటే ఈడీ ఆప్ నేతలను అరెస్ట్ చేస్తుందని కాషాయ పార్టీకి చెందిన కొందరు నాయకులు బెదిరించారని ఆమె ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేత ప్రవీణ్ శంకర్ కపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రవీణ్ శంకర్ కపూర్ ఆమెపై కోర్టులో పరువు నష్టం పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఈ కేసుపై రౌస్ అవెన్యూ కోర్టు తాజాగా విచారణ చేపట్టింది. విచారణ జరిపిన న్యాయస్థానం అతిశీ ఒక వ్యక్తిని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదని, పార్టీని ఉద్దేశించి చేశారని పేర్కొంటూ పరువు నష్టం పిటిషన్‌ను కొట్టి వేసింది. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో అతిశీకి కోర్టులో ఊరట లభించింది.

## మైనర్ ను గర్భవతిని చేసిన యువకుడు..

ప్రేమించానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఓ మైనర్ ను గఠవేతిని చేశాడో యువకుడు.. తీరా వేరే అమ్మాయిని పెళ్లిచేసుకోవడంతో ఆ బాలిక పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. బాలికను మోసం చేసినట్లు నిర్ధారించే సాక్ష్యాలు బలంగా ఉండడంతో శిక్ష తప్పదని భావించిన యువకుడు కొత్త ఎత్తు వేశాడు. పెద్దమనుషులను రంగంలోకి దించి రూ.5 లక్షలతో కేసు నుంచి బయటపడే ప్రయత్నంచేశాడు. నల్గొండ జిల్లాలో జరిగిన ఈ అమానవీయ ఘటన వివరాలు.. జిల్లాలోని ఎరసానిగూడెం గ్రామానికి చెందిన ఓ బాలికను ఆరేళ్ల క్రితం చిప్పలపల్లి గ్రామానికి చెందిన వెంకన్న అనే యువకుడు ప్రేమించానని, పెళ్లిచేసుకుంటానని చెప్పి నమ్మించాడు. మాయమాటలతో మభ్యపెట్టి శారీరకంగా వాడుకున్నాడు. దీంతో బాలిక గఠరే దాల్చగా.. వెంకన్న మాత్రం వేరే పెళ్లి చేసుకున్నాడు. దీంతో పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడంటూ వెంకన్నపై బాలిక కట్టంగూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో పోలీసులు సదరు యువకుడిపై కేసు నమోదు చేసి వెంకన్నను కోర్టులో హాజరుపరిచారు. డీఎన్ఏ పరీక్షల్లోనూ బాలిక గరాసేకి కారణం వెంకన్నేనని తేలింది. దీంతో ఈ కేసులో శిక్ష తప్పదని భావించిన వెంకన్న పెద్దమనుషులతో రాజీకి ప్రయత్నించాడు. పెద్ద మనుషులు బాలిక శీలానికి ఖరీదు కడుతూ.. రూ.5 లక్షలు ఇవ్వాలని తీర్మానించారు. ఇందులో రూ.3.50 లక్షలు పెద్ద మనుషుల పేరుమీద బ్యాంకులో జమ చేసి, మిగతా రూ.1.50 లక్షలు కేసు ముగిసిన వెంటనే ఇచ్చేలా వెంకన్న డీల్ కుదుర్చుకున్నట్లు తెలిసింది.

# చాపిరేవుల గ్యాస్ సిలిండర్ పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శ





## -ఆర్థిక సాయం అందజేసిన నాగిని రవిసింగారెడ్డి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 . పల్లె వెలుగు**):నంద్యాల మండలం చాపిరేవుల లో మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు ఓ ఇంట్లో పేలిన గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ఇద్దరు మ ృతి చెందగా 8 మందికి కాలిన గాయాలు అయ్యాయి. గాయాలతో ఉన్న వారిని ప్రభుత్వ ఆసుపత్రి తరలింపు చికిత్స అందిస్తున్నారు. ప్రమాద ఘటన విషం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ సతీమణి నాగిని రవి సింగారెడ్డి ప్రమాద బాధితులను కలిసి వివరాలను తెలుసుకొని, పరామర్శించి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు వైద్య అధికారులను ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని కోరడం జరిగింది. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.ఈ సందరరేగా నాగిని రవి సింగిరెడ్డి మాట్లాడుతూ... ప్రమాదం జరగడం దురద ృష్ట కరమని, ప్రమాద బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరడం జరిగింది.

మ ృతుల కుటుంబాలకు, బాధితులకు ప్రభుత్వము ఆర్థికంగా సాయం అందించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఆదిరెడ్డి, భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి,సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



**పల్లె వెలుగు జనవరి 28** డోన్ పట్టణంలో జాతీయ రోడ్డు భద్రత మాసొత్సవాలలో భాగంగా హెల్మెట్ వాడకం గురించి పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని బైక్ ర్యాలీ ద్వారా నిర్వహించిన ఎంవిఐ క్రాంతి కుమార్, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డోన్ డిఎస్పీ శ్రీనివాసులు, పట్టణ సిఐ ఇంతియాజ్ భాషా, ఎస్సై శరత్ కుమార్ రెడ్డిలు, పోలీసు సిబ్బంది మరియు వాహనదారులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో డీఎస్పీకి సన్మానం



**పల్లె వెలుగు జనవరి 28** డోన్ డీఎస్పీ శ్రీనివాసులు కి ఉత్తమ సేవ అవార్డు వచ్చిన సందరమేుగా డోన్ నియోజకవర్గ మాల మహానా డు కమిటీ తరుపున సన్మానం చేయడం జరిగింది.డోన్ మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జి నారాయణ, మండల ప్రెసిడెంటు రాజశేఖర్, డోన్ పట్టణ ప్రెసిడెంటు నాగేంద్ర, జిల్లా కార్యదర్శి ఓభయ, మాజీ కౌన్సిలర్ జాన్సన్, లాయర్ సూరిబాబు మాల మహనాడు నాయకులు రమేష్ లారెన్స్, షెడ్రాక్, శిఖామణి, అరుణ్ కుమార్, శ్రీరాములు, ప ృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

# ఒక వైపు శ్రీశైలం రిజర్వాయర్ లో నీళ్లు లేకుండా ఖాళీ చేస్తారు



## -మరో వైపు జల్ జీవన్ మిషన్ ద్వారా రిజర్వాయర్ల తో తాగునీటి సరఫరానా ఇది ఎలా సాధ్యం

## -సిద్దేశ్వరం వద్ద కృషా?నది పై తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణమే సాగు, తాగు నీటికి శాశ్వత పరిష్కారం.

## -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 . పల్లె వెలుగు**):విద్యుత్ ఉత్పత్తి పేరుతో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి దిగువకు నీటిని తీసుకెళ్తూ శ్రీశైలం ప్రాజెక్టును ఒక వైపు ఖాళీ చేస్తూ మరో వైపు జల్ జీవన్ మిషన్ ద్వారా జిల్లా లోని ఐదు రిజర్వాయర్లతో అనుసంధానం చేసి ప్రజలకు తాగునీరు అంటున్నారు, నంద్యాల జిల్లా అలగనూరు రిజర్వాయర్ ప్రధానకట్ట కుంగి, ఇదేళ్ళుగా అలగనూరు రిజర్వాయర్ లో చుక్క నీరులేదు, నీరు ఉండాల్సిన చోటా రిజర్వాయర్ లో పశువులు మేపుకుంటూ కొందరు పొలాలు సాగుచేసుకుంటున్నారని ఇలా రాయలసీమలోని అన్ని రిజర్వాయర్లలో ఉండాల్చిన టీ ఎం సి ల నీరు నిల్వ ఉంచడానికి అవకాశం లేదు, ఉన్న నీటిని రైతుల ఆయకట్టు సాగుకు, పరిశ్రమలకే సరిపోవడం లేదని, జల్ జీవన్ మిషన్ నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి, స్వచ్చమైన తాగునీరు అందించే లక్ష్యం నెరవేరడం లేదని, ప్రధానమంత్రి మోడీ లక్ష్యం నెరవేరాలంటే నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద క ృషా?నది పై తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేయడమేనని, దీంతో సంగమేశ్వరం వద్ద క ృషా? నదిలో సుమారు 60 టీఎంసీ ల నీరు నిలుస్తుందని, నంద్యాల జిల్లాతో పాటు రాయలసీమ ప్రాజెక్టులకు నీరు అంది సాగు, తాగునీరు అందుతుందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని సెయింటనరీ హల్ లో 20 సూత్రాల పథకం అమలు పై రాష్ట్ర చైర్ ఫర్సన్ లంకా దీనకర్ అధ్యక్షతన , నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ తదితర జిల్లా స్థాయి అధికారులతో విస ృత




స్థాయి సమావేశం జరిగింది .ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో వస్తావ పరిస్థితులకు అనుగుణంగా అధికారులు అంచనా వేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సక్రమంగా నివేదికలు అందించి నిధులు దుర్వినియోగం కాకుండా నిజమైన భాధితులకు పథకాలు అందేలా చూడాలని, గత వైసీపీ పాలనలో కేవలం వైసీపీ నాయకుల లబ్దికోసం జల్ జీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేశారని, ఆలాంటి పొరపాటు మళ్ళీ మా ఉమ్మడి ప్రభుత్వంలో జరుగకుండా చూడాలని అధికారులను ఎంపీ శబరి కోరగా 20 సూత్రాల పథకం అమలు రాష్ట్ర చైర్ ఫర్సన్ లంకా దినకర్ వెంటనే జిల్లా ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్. ఈ మనోహర్ ను ఎంపీ, జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్ ల మాటలు విన్నారుగా గత ప్రభుత్వ తప్పిదాలు మళ్ళీ జరుగకుండా చేస్తూ జల్ జీవన్ మిషన్ నంద్యాల జిల్లాలో సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఇతర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు సక్రమంగా అమలు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

# నంద్యాల జమ్మలమడుగు హైవే ఎక్సటెన్షన్ పనులు అపండి



**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 .పల్లె వెలుగు** :రైతులకి అన్యాయం జరుగుతున్నా నంద్యాల నుంచి జమ్మలమడుగు హైవే ఎక్సటెన్షన్ పనులు నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి అపించారు.నంద్యాల జమ్మలమడుగు పనులు కానాల వద్ద సర్వే పనులు వైఎస్ఆర్సీపీ నాయకులకు అనుగుణంగా ఆల్రెడీ 40 ఫిట్ ఎక్సిస్టింగ్ రోడ్డు ఉన్నాకూడా మళ్ళీ వైఎస్ఆర్సీపీ వల్ల వెంచర్లకి అనుకూలంగా ఉండేవిధంగా గత ప్రభుత్వం అలైన్మెంట్ అంత మార్చి సబ్మిట్ చేయడం జరిగింది,నంద్యాల లలో లోకేష్ అన్న పాదయాత్ర లోకూడా రైతులు అందరుకూడ ఈ విషయం తెలియజేయడం జరిగింది.అప్పుడే నితిన్ గట్కరి కి లెటర్ పెట్టా రు,అలన్మెంట్ లేకుండా రైతులకి ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులకి తెలియ జేయడం జరిగింది.అయిన కూడా ఇప్పుడు ఎగ్జిస్టింగ్ 40 ఫిట్ రోడ్డు ఉన్నాకూడా మళ్ళీ అధికా రులు తీసుకొచ్చారని అధికారులతో కూడా మాట్లాడం జరిగింది.లోకేష్ అన్న కి మెసేజ్ పేట్టం గానే వెంటనే రెస్పాన్స్ అయ్యి ఇంఛార్జి మినిస్టర్ తో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరిం చుకోండి అని తెలియజేయడం జరిగింది.రైతులు లోకేష్ కి భూమా బ్రహ్మానంద రెడ్డి క ృజ్ఞతలు తెలిపారు





# వరాహమిహిరుడు ఖగోళశాస్త్రవేత్త.

**మంత్రాలయం జనవరి28 పల్లె వెలుగు** మనలో వరాహమిహిరుని పేరు చాలమంది విని ఉంటారు. అయన గొప్ప ఖగోళ శాస్త్రజ్ఞుడు, జ్యోతిషి. అయన పేరు మిహిరుడు అని. కానీ ఆయనకు వరాహ మిహిరుడు అనే పేరు ఎలా వచ్చింది ? తెలుసుకుందాం .

పూర్వం ఉజ్జయిని రాజైన విక్రమార్కుని ఆస్థానములో మిహిరుడు గొప్ప విద్వాంసుడు. విక్రమార్క మహారాజు కు ఒక కొడుకు పుట్టిన తరుణం లో రాజు ఆస్థాన జ్యోతిష్కులు అందరిని పిలిచి జనన కాలమును బట్టి తన కుమారుని జాతకాన్ని సిద్ధపరచమని కోరాడు. ఆస్థాన జ్యోతిష్కులందరు జాతకమును సిద్ధపరచి , గ్రహ స్థానముల బలాబలములను పరిశీలించి కుమారునకు 18వ యేట ఏదో ఒక గండమున్నదని చెప్పారు..కాని గండము గడచి బయట పడ వచ్చునని తెలిపారు. .దీనికి భిన్నముగా మిహిరాచార్యుడు ఆ బాలుడు 18 వ ఏట పలాన మాసమున పలానా దినమున సూర్యోదయానంతరము 27 ఘడియలకు వరాహమువల్ల (పంది) ప్రాణములు కోల్పోతాడని జంకు గొంకు లేకుండ నిర్మొహమాటముగా చెప్పాడు. ఆరాజు తన మంత్రులను సలహా అడిగాడు. తన భవనానికి మైలు దూరములో 7 అంతస్తుల భవనము నొకటి నిర్మించి దాని చుట్టును 80 అడుగుల ఎత్తున ప్రాకారమును కట్టి, క్రిమికీటకములు గూడ లోన ప్రవేశించుటకు వీలు లేనంత కట్టడి చేసి, రాకుమారునకు కావల్సిన సమస్త సౌకర్యములను ఏర్పాటు చేసాడు. విద్యాభ్యాసమునకు కూడ ఆభవనములోనే తగు ఏర్పాట్లు చేసారు. జ్యోతిష్కులు పేర్కొన్న గడువు ఇంక 2 రోజులు ఉన్నదనగా ఆ భవనము చుట్టూ అడుగడుగున అంగ రక్షకులను నిలిపి బయటి ప్రాణి ఒక్కటి కూడా లోపలికి పోకుండ జాగ్రత వహించాడు. కుమారుని క్షేమాన్ని తెలపడానికి వేగులని ఏర్పాటు చేసాడు. మధ్యాహ్నం 3జాముల వరకు వేగులు తడవ తడవకు ఒకరి వెనుక ఒకరు వచ్చి రాకుమారుడు క్షేమమేనని తెలిపారు. రాజుగారు నిండు సభలో జాతక పలితములను గూర్చి దైవ్జలతో చర్చలు జరిపారు. కొందరు దైవ్జలు మిహిరాచార్యుడు జాతక గణన లో ఏదో తప్పు చేసాడని అన్నారు. ఇంతలో సూర్యోదయాది నుండి 26 వ ఘడియ గడచింది. .అప్పుడు ఒక వేగు వచ్చి రాకుమారుని క్షేమ వార్త తెలిపాడు. తర్వాత అందరు రాకుమారుని చూడడానికి బయలు దేరారు. దారిలో 28వ ఘడియ సమయములో ఒక బంటు వచ్చి కుమారుని క్షేమ సమాచారం తెలిపాడు. అందరు మిహిరుని వంక చూసారు. మిహిరుడు మాత్రం రాకుమారుడు ఈలోకం వదిలి అప్పుడే ఘడియ సమయం మైందని



నొక్కివక్కాణించాడు.

రాకుమారుడు చల్ల గాలికి డాబా మీదికి వెళ్ళినాడని తెలిసింది. గుండెలు దడదడ కొట్టుకుంటుంటే అందరు ఏడవ అంతస్తు డాబా పైకి వెళ్ళీ చూసారు. అక్కడ ఒక ధ్వజ స్తంభము క్రింద ఇనుప వరాహ విగ్రహము రొమ్ముపై బడి నెత్తురు కారి మరణించిన రాజకుమారుని చూసారు. రాజు పుత్రశోకంతో విలపించాడు. ఆకాలంలో భవనం నిర్మించేటప్పుడు వారి కులదైవం ఐన వరాహమూర్తి విగ్రహాన్ని శిల్పి స్తంభముపై నిలిపాడు. కానీ .దైవాంశతో అది రాకుమారుని మరణమునకు కారణం అయ్యింది. .అప్పటినుంచి మిహిరుడికి వరాహ మిహిరుడు అనే పేరు వచ్చింది.

# అధికారులు అలసత్వం వీడి వలసల నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలి

**గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి**
**అవగాహన కల్పించండి**
**విద్యార్థులు వలసలు వెళ్లకుండా ఆపండి**
**అవసరమైన చోట సీజనల్ హాస్టళ్లను**
**వెంటనే ఏర్పాటు చేయాలి**
**టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను**
**ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, పల్లె వెలుగు .అధికారులు అలసత్వం వీడి వలసల నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపిడిఓ,ఉపాధి హామీ ఏపిడీలు, ఏపిఓ లను ఆదేశించారు..మంగళవారం ఉదయం ఉపాధి హామీ పథకం అమలుపై,వలసల నివారణ అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని మండలాల ఎంపిడిఓ లు, ఏపిడీలు, ఏపిఓ లతో లోతుగా సమీక్షించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో వలసలు వెళుతున్నారని పత్రికల్లో తరచుగా కథనాలు వస్తున్నాయి..గ్రామాలకు వెళ్లి అవగాహన కల్పించడం కానీ, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్ లకు వెళ్లి వలసలు వెళ్లే వారితో మాట్లాడి వారిని ఆపడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నట్లు కన్పించడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..ఈ అంశంలో అధికారుల్లో స్పందన లేదని, మేల్కొనాలని, వలసల నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. గ్రామాలకు వెళ్లి క్యాంపులు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.. పిల్లల చదువులు భంగం కాకుండా తల్లిదండ్రులను ఒప్పించాలన్నారు.. అవసరమైన చోట సీజనల్ హాస్టళ్లను ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. వలసలు నివారించేందుకు గాను వలసలు వెళ్తున్న గ్రామాలకు ఏపిఓ లు, ఎంపిడిఓ లు టీమ్ లుగా వెళ్లి కూలీలతో మాట్లాడి ఉపాధి హామీ పనుల కల్పన, వేతనం గురించి, పిల్లల చదువులకు భంగం కలుగుతుందని వివరించే విధంగా పూర్తి స్థాయికి అవగాహన కల్పించాలన్నారు.. అందుకు సంబంధించిన ఫోటోలు, వివరాలను తనకు సమర్పించాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.... గత ఏడాదిలో ఇదే సమయానికి 88 వేల మందికి ఉపాధి పనులు కల్పిస్తే ఈ ఏడాది ఇదే సమయానికి కేవలం 53 వేల మందికే పనులు కల్పించారన్నారు..అధికారులు అలసత్వం తో ఉన్నారని, ఇలాగే ఉంటే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. రేపటి నుంచి గ్రామాలకు వెళ్లాలని,ప్రతి కూలీ తో మాట్లాడి, వలసలను ఆపేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. రెండు వారాల్లో పూర్తి స్థాయిలో పనులు కల్పించకపోతే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.. ఉపాధి హామీ ఎపిడి లు సక్రమంగా పనిచేయడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. డివిజన్ ల వారిగా ఈ రెండు నెలలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను రేపు సాయంత్రం లోపు సమర్పించాలని కలెక్టర్ ఏపీడీలను ఆదేశించారు.. గత కొన్ని వారాల నుండి చెబుతున్నప్పటికీ కూడా కూలీలకు పనులు కల్పించడంలో ఎందుకు పురోగతి సాధించలేక పోతున్నారని, పనులు ఉన్నప్పటికీ, ఎందుకు పనులు కల్పించడం లేదని కలెక్టర్ ఆలూరు, చిప్పగిరి, దేవనకొండ, కోడుమూరు, ఎమ్మిగనూరు, కల్లూరు, మంత్రాలయం, కౌతాళం, పెద్దకడబూరు, హొాల గుంద, పత్తికొండ, వెల్దుర్తి, ఆస్పరి, సి.బెలగల్ మండ లాలు ఎంపిడిఓ, ఏపీఓ లను ప్రశ్నించారు.. జనవరి 31 వ తేది నాటికి కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో తప్పకుండా పురోగతి సాధించాలని, లేదంటే సంబంధిత ఎంపిడిఓ, ఏపీఓ, ఏపీడి ల మీద చర్యలు తప్పవన్నారు.. అదే విధంగా ఫిబ్రవరి 15వ తేది నాటికి కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో 100 శాతం పురోగతి సాధించాలన్నారు.. ఈ రెండు నెలల్లో కూలీలకు వంద శాతం ఉపాధి పనులు కల్పించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు.. వలసలు వెళుతున్న గ్రామాల వద్దకు వెళ్లి అక్కడున్న కూలీలతో మాట్లాడి ఉపాధి పనులు కల్పిస్తాం, వలసలు వెళ్లొద్దండి అని అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వలసలు వెళుతున్న గ్రామాలలో సీజనల్ వసతి గృహాలు లేనిచోట ప్రతిపాదనలు పంపాలని, వెంటనే మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు వలసలు వెళ్లకుండా ఎంఈవో లు కూడా బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ఆదోని, తుగ్గలి, కోసిగి మండలాలు కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో 75 శాతం పురోగతి సాధించా యని, అయినప్పటికీ ఇంకా మెరుగైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. డివిజన్ ల వారీగా ఎక్కడ పనులు జరుగుతున్నాయి?ఎక్కడ పనులు జరగడం లేదు? రానున్న రెండు నెలలకు సంబంధించి ఏ విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకున్నారు?ఎన్ని గ్రామాలను సందర్శించారు? అని కలెక్టర్ ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, కర్నూలు ఏపీడీలను ఆరా తీశారు??? మండలాల వారీగా సమీక్షలు నిర్వహించుకుని కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో ఇంకా చాలా పురోగతి తీసుకొని రావాలన్నారు.. వలసలు నివారించే విధంగా గ్రామాలను సందర్శించి కూలీలకు అవగాహన కల్పించాలన్నారు.. ఎవరైనా వలసలు వెళ్లి ఉంటే వారి పిల్లలను సీజనల్ వసతి గృహాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అదే విధంగా డివిజన్ ల వారీగా ఏపీడీ లు తీసుకున్న చర్యలను తనకి సమర్పించాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు..గోకులంల నిర్మాణాలు ఇప్పటివరకు 471 మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని మండలం గోకులం నిర్మాణాల్లో వెనుకబడి ఉందని, త్వరతగతిన పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు..టెలికాన్ఫరెన్స్ లో డ్వామా పిడి వెంకటరమణయ్య, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీవోలు పాల్గొన్నారు...




# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి
## రహదారి రోడ్డు భద్రత పై అవగాహన
### ఆర్టీవో భరత్ చవాన్



కర్నూలు పల్లె వెలుగు ... కర్నూలు నగరంలోని కేంద్రీయ విద్యాలయం స్కూల్లో జాతీయ రహదారి రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమాలు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు, ఆర్టీవో భరత్ చవాన్, పర్యవేక్షణలో రోడ్డు భద్రత సదస్సు కొనసాగింది, ఈ కార్యక్రమంలో స్కూల్ బస్ డ్రైవర్లు, క్లీనర్లు మరియు విద్యార్థులు విద్యార్థినిలు, పాఠశాల సిబ్బంది హాజరయ్యారు. స్కూల్ పిల్లల డ్రైవర్ల క్రమం తప్పకుండా ఆరోగ్యల తనిఖీలపై కలుగజేశారు. విద్యార్థులను ఇంటి నుండి పాఠశాలకు మరియు పాఠశాల నుండి నివాసానికి తీసుకెళ్లడానికి మరియు భద్రతను గూర్చి సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్ నాగరాజా నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబు కిషోర్ లు మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా, విద్యార్థులకు రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర? అవగాహన కల్పించరు. మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమన్నారు, వాహనదారులు మత్తు పదార్థాలు, మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు, ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్. నాగరాజ నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి. బాబు కిషోర్, ఎన్. గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్లు చలపతి, వి. విజయ భాస్కర్, మరియు హోమ్ గార్డు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు, స్కూల్ యజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేద్దాం: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





పెనుగొండ: జనవరి 28 పల్లె వెలుగు .

జనవరి 31న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పెనుగొండలో ఏర్పాటులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, జెసి రాహుల్ కుమార్ రెడ్డి.

పెనుగొండ శ్రీ నగరేశ్వర, మహిషాసురమర్దిని శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానం నందు జనవరి 31న నిర్వహించే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, జెసి రాహుల్ కుమార్ రెడ్డి తొలుత పెనుగొండ వ్యవసాయ మార్కెట్ యార్డు నందు హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించి ఆర్ అండ్ బి, మార్కెట్ యార్డ్ అధికారులకు పలు సూచనలు చేశారు. హెలిపాడ్ ను పటిష్ట పరచడంతో పాటు, చుట్టుపక్కల ఉన్న పొదలను తొలగించి శుభ్రం చేయించాలని ఆదేశించారు. అనం తరం శ్రీ నగరేశ్వర, మహిషాసురమర్దిని శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానంను సందర్శించి నగరేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన హారతిని అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జెసి లకు శేష వస్త్రాలను కప్పి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు పలికారు. ఆలయం మొత్తం పరిశీలించిన అనంతరం, ఆలయానికి ఆనుకుని ఉన్న నిత్యాన్నదాన సత్రం ప్రాంగణంలో జనవరి 31న హోమం నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శ్రీ వాసవి ధామ్ ను సందర్శించి 90 అడుగుల కన్యకా పరమేశ్వరి అమ్మవారి పంచలోహ విగ్రహాన్ని దర్శించుకున్నారు. ఆలయ సెక్రటరీతో కార్యక్రమ వివరాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల పరిశీలనలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, ఆర్డిఓ దాసిరాజు, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి ఇ.వి సుబ్బారావు, దేవాలయాల తనిఖీ అధికారులు వి.వెంకటేశ్వరరావు, జి.ప్రసాద్, తహసిల్దార్ అనిత కుమారి, ఎంపీడీవో టి.ఎస్ మూర్తి, శ్రీ వాసవి దామ్ సెక్రటరీ కె.రాజా, పెనుగొండ సిఐ ఆర్.విజయ్ కుమార్, ఎస్.ఐ గంగాధర్, ఆర్ అండ్ బి అధికారులు, మార్కెట్ యార్డ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించి
## రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ ను తనిఖీ
### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి .శాంతికళ



కర్నూలు పల్లె వెలుగు ...ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కల్లూరును సందర్శించి రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ ను తనిఖీ చేశారు , జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి తక్కువగా ఉన్నదని 100% పూర్తి చేయాలని ఆదేశించారు మరియు ల్యాబ్ ను తనిఖీ చేశారు. తదుపరి %మీాన్వూ% లు మరియు ఆరోగ్య కార్యకర్తలకు సమావేశం నిర్వహించి వారితో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన ఆరోగ్య సేవలు అందించాలని ఆ వివరాలను సంబందిత రిజిస్టర్ మరియు పోర్టల్ నందు నమోదు చేయాలని మరియు ఆరోగ్య కార్యక్రమాలపై ముఖ్యంగా బాల్య వివాహాలు జరగకుండా అమ్మాయిలకు 18 సంవత్సరాలు , అబ్బాయిలకు 21 సంవత్సరాలు పూర్తి అయిన తరువాత మాత్రమే వివాహాలు జరుగునట్లు చూడాలని , మూడు సంవత్సరములు తాత్కాలికంగా కుటుంబ నియంత్రణ పద్ధతులు వాడాలని ఆ తరువాతనే తల్లికి అవసరమైన శరీర ఆకృతిని కలిగి ఉంటారని మరియు గర్భం దాల్చడానికి సిద్ధంగా ఉంటారని ఈ విషయాలపై ప్రజలను అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో %ణమీా% నూకరాజు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి డాక్టర్ మోతీలాల్ నాయక్ , ఆరోగ్య పర్యవేక్షకులు , %మీాన్వూ% లు , ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# సేంద్రియ ఎరువులతో భూసారాన్ని పెంచుదాం





## అధిక దిగుబడులు సాధిద్దాం రసాయనిక ఎరువులు వద్దు....సేంద్రియ ఎరువులు ముద్దు

**సిరివెళ్ల న్యూస్ పల్లె వెలుగు** రసాయన ఎరువులు వద్దని.. సేంద్రియ ఎరువులు ముద్దని.. సేంద్రియ ఎరువులతోనే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని వినూత్న ఆగ్రోటెక్ ప్రతినిధులు అన్నారు. సోమవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలోని సిరివెళ్ల మండలం గోవిందపల్లి గ్రామంలో వినూత్న ఆగ్రోటిక్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్ ఏఎస్ఎం .మోహన్ కుమార్, ఎస్ ఓ. మస్తాన్ ,ఎఫ్ఏ వెంకన్న తదితరులు పాల్గొని రైతు సోదరులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వాడటం వలన భూసారం దెబ్బతిని వాతావరణం కలుషితమవుతుందని వారు గుర్తు చేశారు. తద్వారా పంటలకు చీడపురుగులు పెరిగిపోయి దిగుబడి తగ్గిపోతుంది అని పేర్కొన్నారు సేంద్రియ ఎరువులో వాడటం వలన భూసారం పెరగడమే కాకుండా నాణ్యమైన అధిక దిగుబడులను సాధించవచ్చు అన్నారు అందువలన రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని వినుత్న ఆగ్రోటెక్ ఎల్ఎల్ పీ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బిల్లా రాజేష్ యాదవ్ అన్నారు అదేవిధంగా రైతులు పండిస్తున్న వివిధ పంటలలో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు ఈ సందరరేగా ఏర్పాటుచేసిన రైతు సదస్సు కార్యక్రమంలో నేటి వ్యవసాయంలో రసాయన ఎరువులు మరియు రసాయన మందులు వాడటం నానాటికి పెరిగిందన్నారు వీటి ప్రభావం వల్ల మనకు తెలియకుండానే భూమిలో ఉన్న జీవరాశులపై అధికంగా ఒత్తిడి పెరగడంతో పాటు అధిక రసాయన ఎరువులు వాడటం వల్ల భూమిలోని జీవరాశులలో అతి ముఖ్యమైన సముదాయమైన సూక్ష్మంగా జీవుల పైన పడి వాటి సంఖ్య తగ్గిపోతుంది అన్నారు తద్వారా గణనీయమైన మార్పులు భూమిలో సంతరించుకుని భూమికున్న సహజ గుణాలు మరియు ఆరోగ్య పరిస్థితి నానాటికి క్షమిస్తుందన్నారు తద్వారా రైతుకు పెట్టుబడి విషయంలో అధికమై భారం కూడా పడుతుందన్నారు వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్.బి సంస్థ గత రెండు సంవత్సరాలుగా సేంద్రియ జీవన ఎరువులు అందిస్తుందన్నారు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గడంతో పాటు భూమి సారవంతంగా తయారవుతుందన్నారు"యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ంఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలుకు ముందస్తు నమోదు తప్పనిసరి



**కొత్తపల్లి : జనవరి 28 పల్లె వెలుగు** కందులను మద్దతు ధరకు కొనుగోలు చేయాలంటే ముందస్తు నమోదు తప్పని సరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.మహేష్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామ శివారుల్లోని కందిపొలాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ నందు కందిపంట సాగు చేసుకొని పంటనమోదు చేయించుకున్న రైతులు ప్రభుత్వ మద్దతు ధర రూ.7550 ను పొందేందుకు సంబధిత రైతు సేవా కేంద్రాలను సందర్శించి వారి పంటల వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా రీబీ సీజన్ నందు పంటలు సాగుచేసుకొన్న రైతులు యాజమాన్య పద్ధతులతో తెగుల్లను నివారించ వచ్చునన్నారు. అదేవిధంగా దుద్యాల పశువైద్యాధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం కోసం, మేలు రకాల దూడలకోసం ఈనెల 20 నుంచి 30 వ తేదీ వరకు గ్రామాలలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిభిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటితో పాటు గొర్రెలు, మేకలు, కోళ్లల్లో వచ్చే బొబ్బ రోగం, కొక్కెర తెగులుకు టీకాలు సంబంధిత పశువైద్యశాలనందు అందుబాటులో ఉన్నాయని అవసరమైన వారు వినియోగించుకో వాలని సూచించారు. కార్యక్రమంలో వి.ఏఏ షఫీ. గ్రామ రైతులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి






## ఫిబ్రవరి 10వ తేది నుండి 20వ తేది వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, మార్చి 01వ తేది నుండి 20వ తేది ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు .ఫిబ్రవరి** 10వ తేది వరకు 20వ తేది వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు, మార్చి 1వ తేది నుండి 20వ తేది వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాలులో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఫిబ్రవరి 10వ తేది నుండి 20వ తేది వరకు జరగనున్నాయని, 91 పరీక్షా కేంద్రాల్లో 15194 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు..ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 1వ తేది నుండి మార్చి 20వ తేది వరకు 69 సెంటర్ల లో 45,325 (మొదటి సంవత్సరం 23,098, రెండవ సంవత్సరం 22227) మంది విద్యార్థులు హాజరు అవుతున్నారన్నారు..ఈ పరీక్షల నిర్వహణకు ఆయా శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రశ్నా పత్రాల భద్రతకు ఆర్మ్డ గార్డ్స్ ఏర్పాటు తో పాటు పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.. ఫ్లయింగ్ స్క్వాడ్స్ నియామకం చేయాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రశ్నా పత్రాలు స్టోరేజ్ పాయింట్ నుంచి పరీక్ష కేంద్రాలకు వెళ్లే వరకు పోలీసు ఎస్కార్ట్ ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ తో పాటు పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ప్రతి ఎగ్జామినేషన్ హాల్ లో త్రాగు నీరు ఏర్పాటు చేయాలన్నారు.. పరీక్ష కేంద్రాల్లో సరిపడా లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రాల వద్ద పరిశుభ్రత ఉండేలా మున్సిపల్ కమీషనర్, డిపిఓ చర్యలు తీసుకోవాలన్నారు..ఫస్ట్ ఎయిడ్ కిట్స్, అవసరమైన మందులు ఏర్పాటు చేయాలని డీఎంఎచ్ వో ను ఆదేశించారు..పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఆర్ఓను ఆదేశించారు.

8 పరీక్ష కేంద్రాల వద్ద బస్సు సౌకర్యం అవసరం ఉందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ బికె.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, డిఎస్పీ బాబుప్రసాద్, ఆర్ఐఓ గురవయ్య శెట్టి, డివిఓ పరమేశ్వర్ రెడ్డి, పరీక్షల స్పెషల్ ఆఫీసర్ లాలప్ప, ఎస్ఎస్ఏ పిఓ శ్రీనివాసులు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ఎస్ఎస్ఈ ఎగ్జామ్స్ అసిస్టెంట్ కమీషనర్ చంద్రభుషణం విద్యుత్, వైద్య, కార్మిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికే ఆదర్శంగా.. ఆటోమేషన్ కిచెన్ లను తీర్చిదిద్దుతాం..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### సికే దిన్నె మండలంలో మోడల్ కిచెన్స్ ఏర్పాటు చేయనున్న పాఠశాలల పరిశీలన

**కడప, చీఫ్ బ్యూరో జనవరి 28 పల్లె వెలుగు** ఆకాంక్షిత జిల్లాలో ఎంపికైన ఆకాంక్షిత బ్లాకులలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏర్పాటు చేస్తున్న ఆటోమేషన్ కిచెన్స్ (మోడల్ కిచెన్) లను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఆకాంక్ష బ్లాకుల అభివ ృద్ధి పరిశీలనలో భాగంగా... మంగళవారం చింతకొమ్మ దిన్నె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, జె. కొత్తపల్లె ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. మొదటగా చింతకొమ్మ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జె. కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో నిర్మించ తలపెట్టిన ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మోడల్ కిచెన్) భవన నిర్మాణాలకు సంబంధించి స్థల పరిశీలన, అనుకూలతలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందరరేగా సంబందిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంట నిర్వాహకులతో మాట్లాడారు. ప్రస్తుతం నిర్వహణలో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం వంట నిర్వాహకులతో మాట్లాడి.. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందిస్తున్నారా లేదా అని అడుగుతూ అక్కడి వంటగది సౌకర్యాలను పరిశీలించారు. సరుకులు, వంట చెరుకు, వంట గ్యాస్ తదితర వంట నిర్వహణకు అయ్యే ఖర్చు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబందిత ఇంజనీరింగ్ అధికారులకు మోడల్ కిచెన్ ప్లాన్ పై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం సికే మండలంలోని పెద్ద కాంపల్లె గ్రామ రెవెన్యూ పొలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రెవెన్యూ సిబ్బంది విఆర్వో, విలేజ్ సర్వేర్లతో.. విలేజ్ మ్యాపును పరిశీలిస్తూ రోవర్ ద్వారా రీ సర్వే ప్రక్రియ ఎలా నిర్వహిస్తున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిరీ?త గడువులోగా రీ సర్వే పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, ఆగ్రోస్ డిఎం, ఎడిపి పర్యవేక్షక అధికారి జోయల్ విజయ్ కుమార్, సికె దిన్నె తహసిల్దార్ నాగేశ్వరరావు, సంబందిత ఇంజనీరింగ్ అధికారులు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దొమ్మజబ్బు నివారణ హెచ్ ఎస్ టీకాలపై అవగాహన

### -ఖాదర్పూర్ లో ఉచిత పశు ఆరోగ్య శిభిరం

### -ఎ డి గురుజయంతి

**మద్రిపాడు .జనవరి 28 . పల్లె వెలుగు** మండల పరిధిలోని ఖాదర్ పూర్ గ్రామంలో పశు సంవర్ధక శాఖ అధికారి ఎ డి గురుజయంతి ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిభిరంలో పాడి రైతులకు దొమ్మజబ్బు నివారణ హెచ్ ఎస్ టీకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గేదె దూడలకు పెరుగు మందు మరియు వ్యాక్సిన్ వేయుట పశువులలో రోగాల నివారణకు తగు చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గురుజయంతి మాట్లాడుతూ నట్టల నివారణ, ఎలికపాముల నివారణ మందులు, కడుపులో జలగల వంటి నివారణకు మందులు తీసుకువచ్చి అవసరమైన రైతులకు అందజేయడం జరిగిందని అదేవిదంగా సూటి గేదెలకు పోషకపరమైన మందులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక పాడి రైతులు సద్వినియోగం చేసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ ఓ నరసింహులు, ఏ హెచ్ రహమద్ భాషా,పశు సంవర్ధక సహాయకులు



ముజీమిల్, మోహన్ క ృష?, రవి మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# మనలోని మహాశక్తిని ఉత్తేజితం చేయగల నవ్యయోగ సుషుమ్న క్రియ యోగా





**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 . పల్లె వెలుగు** ):నంద్యాల జిల్లాలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాలఅకాడమీ పాఠశాలలో మంగళవారం దివ్య బాబాజీ సుషుమ్న క్రియ యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుసున్న క్రియ యోగ దీక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సుషుమ్న క్రియాయోగ ఫౌండేషన్ ఆత్మానందమయి శిష్యురాలైన శ ృత కీర్తి సభ్యులైన ఉషారాణి కళావతి రిటైర్డ్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ సాంబశివరావు పరమేశ్వర గ్రూప్ చైర్ పర్సన్ బి.ఆంజనేయులు రాజశేఖర్ బాలా అకాడమీ వ్యవసా ్ధపకులు ఎం. సి. కొండయ్య పాల్గొన్నారు. ఆత్మానంద మయి శిష్యురాలైన శ ృత కీర్తి మాట్లాడుతూ నేటి సమాజానికి యోగా యొక్క ప్రాముఖ్యతను విశిష్టతను గురించి చాలా చక్కగా వివరించడం జరిగినది. యోగాలు ప్రధానంగా నాలుగు అంశాలు ఉంటాయని అవి ఏమనగా యోగా ముద్ర ఓంకారము శబ్దముని శ్వాసను దీరంగా భావంతో చేయడము భూమధ్య స్థానంలో ద ృష్టిని ఉంచడము వంటి విషయాలను గురించి వివరించి పిల్లల చేత యోగాసనాలను చేయించడం జరిగినది.పాఠశాల ఫౌండర్ ఎం సి కొండయ్య నేటి విద్యార్థులకు యోగ కార్యక్రమం అనేది ఒక విలువైన ఔషధం అని మనసును మనం ఏకాగ్రతతో నిలుపుకోవడం అనేది ఒక యోగా వలన మాత్రమే సాధ్యమవుతుందని తెలియజేశారు.పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్,ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ యోగా మెలకువలతో ఒత్తిడిని ఎలా దూరం చేసుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించిన సుషుమ్న క్రియ యోగా సభ్యులకి ధన్యవాదాలు తెలియజేశారు.





# ఇర్లపాడు రైతు సేవ కేంద్రం లో పొలంపిలుస్తోంది కార్యక్రమం..

### -కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారిణి పి.సత్యవాణి



**మర్రిపాడు. జనవరి 28 . పల్లె వెలుగు** మర్రిపాడు మండలంలోని ఇర్లపాడు, చిలకపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్ రామ్మోహన్ తెలియజేశారు.ఇర్లపాడు గ్రామానికి ముఖ్య అధికారిణిగా జిల్లా వ్యవసాయ అధికారిణి పి . సత్యవాణి గ్రామ సభలో పాల్గొని గ్రామంలోని గ్రామ ప్రజలతో రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. నత్రజని యూరియా వాడుకను తగ్గించి ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడినట్లయితే మొక్క కూడా ఆరోగ్యంగా పెరుగుతుందని తెలిపారు అదేవిధంగా గ్రామంలోని వరి పంటను పరిశీలించడం జరిగింది. వరి లో కొందరు రైతులు ముఖ్యంగా వరిలో నాటిన కొద్ది రోజులకే వెన్ను రావడం జరుగుతుందని రైతులు అధికారిణి ద ృష్టికి తీసుకువచ్చారు వాతావరణం లో వచ్చినటువంటి మార్పుల వలన వరిలో తొందరగా వెన్ను రావడం జరుగుతుంది అని తెలిపారు ,దీని నివారణ కొరకు ఎకరాకు 30 కేజీలు యూరియాను 15 కేజీల పొటాషియం చిరుపొట్ట దశలో వాడినట్లయితే మొక్కలు వ్యాధి నిరోధక శక్తి పెరిగి మొక్క ఆరోగ్యంగా పెరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా కొంతమంది వ్యవసాయ పనిముట్లు కావాలి అని రైతులు కోరారు. వ్యవసాయ పరికరాల గురించి ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు అవి ప్రభుత్వం నుంచి మంజూరైన వెంటనే గ్రామంలోని రైతు సేవ కేంద్రాలకు కూడా వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సోలార్ పంప్సెట్ లో గురించి రాయితీ కొరకు ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శేషగిరి జిల్లా వ్యవసాయ అధికారి వారి కార్యాలయము, అలాగే ఈ కార్యక్రమం నందు వ్యవసాయ విస్తరణ అధికారి కె. వెంకటేశ్వర్లు గ్రామ వ్యవసాయ సహాయకులు ఐ. రుక్మిణి, ఓ. లక్ష్మీదేవి, ఎన్. లక్ష్మీ లహరి, బి. ప్రవీణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం ఎక్కడ..? సమానత్వం ఎక్కడ..?

**నెల్లూరు . జనవరి 28 . పల్లె వెలుగు** క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం మొదలుకొని ఐదవ శతాబ్దం వరకు జనపదాలు వెలసిల్లాయి. ప్రజలు నివసించే స్థావరాలుగా క్షత్రియులు వీటికి జనపదాలు అని పేరు పెట్టారు. జనాభా పెరిగే కొలది వాటిని మహాజనపదాలుగా విస్తరించారు. జనాభా ప్రాతిపదికగా ఆయా నివసించే స్థావరాలను జనపదాలు, మహాజనపదాలు అభివరి?ంచారు. ప్రస్తుత శతాబ్దంలో నగరాలు, మహానగరాలు, మెట్రోపాలిటిన్ నగరాలు ఎలాగో పూర్వం జనపదాలు మహాజనపదాలు ఉండేవి. ఈ జనాభాలో కూడా రంగు, మతం,కులం వ్యత్యాసాలు నేటికీ ఈ నాగరిక ప్రపంచంలో ఉన్నాయంటే అతిశయోక్తి లేదు. అగ్ర కులాలు నిమ్న కులాలను వారి శ్రమశక్తిని ఆదాయ వనరులు గా భావించి వెట్టి చాకిరీ చేయించేవారు. మనం చరిత్ర తిరగేసుకుంటే ఇది ప్రసూటేమవుతుంది. మధ్యయుగాల్లో దోచుకున్న వాడిదే సొత్తు.. గెలుచుకున్న వాడిదే భూమి.. నిలదీస్తే నాలుక తెగేది.. ప్రశ్నిస్తే శాల్తీ మాయమైపోయేది. ఇప్పటికి చాలాచోట్ల ప్రజల ఆస్తులకు రక్షణ లేదు. వేల ఎకరాల కొలది భూములు దొరల పాషాన ఉంటే ఎకరం భూమిలేని నిరుపేదలు ఎంతో మంది ఉన్నారు. క్రమే నా ప్రశ్నించే గొంతులు ఎక్కువై తిరుగుబాటు లు, ప్రాణ త్యాగాలు ఈ బానిస సంకెళ్ళ నుండి విముక్తి పొందెందుకు ఎందరో మహానుభావులు త్యాగాలు చేశారు. కాలక్రమంలో నాగరికత తెలుసుకుని ప్రజల జీవన విధానాలు మారాయి. ఎన్నో పోరాటాల ఫలితంగా స్వాతంత్రం అనే కల్ల ను తెచ్చుకుంది ఈ భారతదేశం. లౌకిక రాజ్యాంగ పేరొంది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగం రాసుకున్నాము. ఆ రాజ్యాంగం ప్రకారం పరిపాలన చేస్తున్నారు. ప్రజల ఆస్తులకు సరైన కారణం చూపకుండా ప్రభుత్వాలైనా సరే తగినంత పరిహారం చెల్లించకుండా పౌరుల ఆస్తులను స్వాధీనం చేసుకోకూడదు. ఆ లక్ష్మణ రేఖను విస్మరించి అర్థం లేని దూకుడు ప్రదర్శించడం సరికాదని పాలకులకు (అగ్ర వరా?లు గా చెప్పుకునే కులాలకు ) చివట్లేసింది. రాజ్యాంగం ఇచ్చిన వాగ్దానం కారణంగానే వందల ఎకరాల ఆ సామి పక్కనే పావు ఎకరం నిమ్నకులాల వారు మరియు పేద రైతులు సేద్యం చేసుకుంటున్నారు. దినదిన ప్రవర్తమానంగా గ్రామాల్లో నివసించే ప్రజలు పూర్వంతో పోలిస్తే స్వశక్తితో అభివ ృద్ధి చెందడం మొదలుపెట్టారు. పంచాయతీ వ్యవస్థ ఏర్పడ్డాక.. పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు ఊపందుకున్నాయి. ఇది పూర్తి జనాభా ప్రాతిపదికన అగ్రకులాల్లో నివసించే స్థావరాలకు ఊరు అని, నిన్న కులాలను నివసించే స్థావరాలకు కాలనీ లని, తండాలని, హరిజన వాడలని పిలుస్తూ వచ్చారు. కొన్నిచోట్ల మాదిగిళ్ళు, మాల వీధులు,ఎరుకుల యానాదుల ఇల్లు అని కులం పేరుతోనే ఆ ఊర్లని కూడా పిలుస్తున్నారు.మనం స్వతంత్రం వచ్చిందని



ఆనందపడాలా.. సమానత్వం లేదని బాధపడాల అర్థం కాని పరిస్థితి.. దీని వివరణ పూర్తిగా తెలుసుకుందాం. పంచాయతీ క్రింద కొన్ని ఊర్లు ఉన్నాయి. పాలకులు వస్తుంటారు పోతుంటారు.. అభివ ృద్ధి మొత్తం అగ్రవరా?ల నివసించే స్థావరాలు ఉన్నచోటే జరుగుతుంది. అదెలా అంటారా..?చావో, బ్రతుకో, చదువో.. సర్టిఫికెట్స్ కి సచివాలయం లేదా పంచాయితీ కి వెళ్ళాలి.. అదెక్కడుంది ఊర్లో...స్కూల్ కి వెళ్ళాలి అదెక్కడుంది ఊర్లో..తాగు నీరు (మినరల్ వాటర్ ప్లాంట్స్ )అదెక్కడుంది ఊర్లో.. పాలు కేంద్రానికి పోయాలి అదెక్కడుంది ఊర్లో.. ఆరోగ్య కేంద్రం ఊర్లో.. పశు వైద్య శాల ఊర్లో... పోస్ట్ ఆఫీస్ ఊర్లో... రేషన్ బియ్యం తేవాలంటే ఊర్లో..ఇలా ప్రభుత్వం నుండి వచ్చే ఏ కేంద్రం అయినా సరే ఊర్లో స్థాపించాల్సిందే.... నిమ్న కులాల వారు వీరి గ్రామాలు దూరం అయినప్పటికీ వాటి అవసరాల నిమిత్తం ఊర్లోకి వెళ్లాల్సిందే అక్కడ ఖర్చు చేయాల్సిందే...వెరసి పంచాయతీ కేంద్రాలు పరిసర ప్రాంతాల్లో అభివ ృద్ధి చెందుతున్నాయి..ఎక్కడ స్వాత్రంత్ర్యమ్?ఎక్కడ సామాజిక సమానత్వం? ప్రభుత్వాలు ఎక్కడన్నా ఎస్ సి కాలనీ ల్లో లేదా తండాల్లో ఏ ప్రభుత్వం పరమయినా నిర్మాణాలు ఏవి?ఒక్క ఎలిమెంట్రీ స్కూల్ అంగన్వాడీ స్కూల్ తప్ప( అన్ని చోట్ల కాదు )అగ్రవరా?లుగా చెప్పబడే వారి నివాస ప్రాంతాలకే అన్ని తరలి వెళిపోతుంటే..ఆ వర్గం వారు నిమ్న వర్గం వారి ప్రాంతాలకు ఎందుకు రారు.. వస్తారు...ఎప్పుడంటే ఓట్ల కోసం... ఓట్ల కోసం తప్ప ఇక ఆ ప్రాంతాల తో పని లేదు... ఆఖరికి పాలనా పరమయినా శిభిరాలు.. సభలు.. రచ్చ బండలు అవి కూడా ఊర్లోనే దర్శనమిస్తాయి...నేటికీ అగ్ర వరా?లు ప్రాంతాల్లో గుడులకు దళితులకి ప్రవేశం లేదనే వాస్తవాన్ని నమ్మగలరా..??మన పాలకులు దళితుల కోసమే పుట్టామని నిరుపేదల కోసమే సేవ చేస్తామని అందరూ సమానమే అని ఊకదంపుడు ఉపన్యాసాలు వినే ఉంటారుగా... ఈ వాస్తవాలు మింగుడు పడకపోయినా ఇవి కాదనలేని నిజాలు.. డప్పు వేసి చాటింపు చెప్పేవారు గుర్తే కదా.. పంచాయితీ దగ్గరకు రావాలని.. అక్కడ మీ పేరుందో లేదో తెలుసుకోవాలని చాటింపులు వేస్తారు ఆ వేసే వారు కూడా నిమ్న కులస్తులే..అది వేరే విషయం... అదే చాటింపు పంచాయితీలో వేస్తే పలానా ఎస్ సి కాలనీ కి ఎం ఆర్ ఓ వస్తున్నారని అగ్ర కులాల వారు రండహో..... ఒకసారి ఆలోచించండి... సాధ్యమేనా వస్తారా వారు... అక్కడికేంటి వెళ్లేదనే మాట చాలా మందే అంటారు కాబోలు...ఈ కోణం లో సమానత్వం ఏది?? ఎక్కడ??ఈ కులా ల ఉద్ధారణ కు ఈ కులాల్లో నే బలమయినా నాయకత్వం రావాలి.. అందరూ సమానమే అనే భావన మనుషుల్లో రావాలి.. ఈగో లు చిన్న చూపులు కాదు కావాల్సింది.. కులం అనే చీడ ని కూకటి వేళ్ళతో పెకలించాలి అంటే ముందు సమాజం లో మార్పు రావాలి మనుషుల్లో మార్పు రావాలి.. దామాషా పద్ధతి రావాలి నీకెంతో నాకంత ఇది నిజం కాదంటారా....? న్యాయ విభాగానికి వస్తే ఇక కోర్ట్ లు పోలీస్ స్టేషన్ లో అయితే పరపతి పలుకు బడి ఉన్నోడికి చట్టాలు అమలులో జాప్యం జరుగుతుంది...... వారికి లా లో ఉన్న లొసుగులు అన్ని వాడుకునేదుకు అవకాశం లభిస్తుంది..ఏమి లేనోడికి వెను వెంటనే ఎఫ్ ఐ ఆర్ లు నమోదవుతాయి.. ఆ వెనువెంటనే హేబియస్ కార్పస్ రిట్స్ అంటే కేసు మోపబడిన వ్యక్తి ని 24 గంటల్లోపు మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగిపోతాయనేది అతిశయోక్తి కాదు..

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

### డిఎస్పి పి భావన



**కడప చీఫ్ బ్యూరో జనవరి 28 పల్లె వెలుగు** హెల్మెట్ రక్షణ కవచం.. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని.. ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భావన తెలిపారు రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రహదారి ప్రమాదాల నివారణ లక్ష్యంగా కడప జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి పి.భావన ఆధ్వర్యంలో మంగళవారం ప్రొద్దుటూరు పట్టణంలో పోలీసు అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు, మహిళా పోలీసులు, వాలంటీర్లతో కలిసి హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భావన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చున్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరించారు. హెల్మెట్ ధరించని వారిపై కఠినంగా ఎం.వి యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క సంతోషం గురించి ఆలోచించాలని ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భావన తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ మల్లిఖార్జున, ట్రాఫిక్ సి.ఐ దేవకిరణ్, ప్రొద్దుటూరు వన్ టౌన్ సి.ఐ రామక ృషా?రెడ్డి, టూ టౌన్ సి.ఐ యుగంధర్, త్రీ టౌన్ సి.ఐ గోవింద రెడ్డి, ఆర్టీవో మురళి, మహిళా పోలీసులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.









# పరస్పర సహకారంతో ఆర్థిక అభివృద్ధి సాధించండి

**-మహిళాలు రుణాలను సద్వినియోగం చేసుకోండి**

**-నాగిని రవిసింగారెడ్డి**

**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 పల్లె వెలుగు**):శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ నుండి రుణాలు పొందిన వారు పరస్పర సహకారంతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని, రుణాలను సద్వినియోగం చేసుకోవాలని శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శిల్పా సేవాసమితి కార్యాలయంలో 176మంది మహిళలకు 25 లక్షల63వేల రూపాయల రుణాలను చైర్పర్సన్ చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ ఎ మాట్లాడుతూ...గత 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా మహిళా సహకార్ బ్యాంక్ను నిర్వహిస్తూ పేదింటి మహిళల ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. మహిళా సాధికారతకు చేస్తున్న సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ శిల్పా మహిళా సహకార్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని గుర్తు చేశారు. రుణాలు పొందిన మహిళలు పరస్పర సహకారం అందించుకొని సకాలంలో రుణాలను తిరిగి చెల్లించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. భవిషత్తులో మరింత మందికి రుణాలను అందిచేందుకు సంస్థను ముందుకు తీసుకెళ్లడానికి సహకారం అందించాలని, తాము చేస్తున్న సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూరి?మ, మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.




# తల్లి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు అభినందనీయం



**మండల విద్యాధికారి వెంకటేష్ నాయక్**

**జలదుర్గం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు,పలకలు,ప్లేట్లు పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు చిన్నపరెడ్డి**

**ప్యాపిలి, జనవరి 28. పల్లె వెలుగు :** ప్రతి సంవత్సరం తన తల్లి ధర్మన్నగారి సుభాషిణి జ్ఞాపకార్థం మండలంలోని ఏదో ఒక ప్రభుత్వ పాఠశాలకు మరియు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పలకలు, నోట్ బుక్స్ వంటి, అవసరమైన సామాగ్రిని అందిస్తూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయ దంపతులు చిన్న పరెడ్డి మరియు జీవిత లు అందరికీ ఆదర్శనీయమని ప్యాపిలి మండల విద్యాధికారి వెంకటేష్ నాయక్ కొనియాడారు. మండలం లోని జలదుర్గం గ్రామంలోని హరిజనవాడ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ప్రియాంక అధ్య క్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా యం.ఈ.ఓ వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యం. ఈ.ఓ మాట్లాడుతూ ప్యాపిలి మండలంలో మెట్టుపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చిన్నపరెడ్డి ప్రతి సంవత్సరం తన తల్లి సుభాషిణి జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలకు, విద్యార్థులకు తన సొంత ఖర్చుతో ప్యాపిలి మండలంలోని పాఠశాలలకు మరియు విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేయడం అనేది నిజంగా అభినందించదగ్గ విషయం అని పేర్కొన్నారు. మరో అతిథి గా హాజరైన ప్యాపిలి పట్టణ బీ.సీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు చిన్నపరెడ్డి గతంలో కూడా ప్యాపిలి మండలంలోని సిద్దనగట్టు, హుసేన పురం, పి.ఆర్. పల్లి, మాదినేనిదొడ్డి, బూరుగుల, ప్యాపిలి బి.సీ కాలనీ పాఠశాల,మరియు కొచ్చెర్వు గ్రామపాఠశాలలకు మరియు విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందించడమే గాక తన తల్లి పేరు మీద అన్నదాన కార్యక్రమం చేస్తూ, వృద్ధులకు, అనాథఆశ్ర మాలకు కూడా నిరంతరం సేవా కార్యక్రమాలు చేయటం అనేది అందరికీ ఆదర్శనీయం అనీ కొనియా డారు. రామక ృషా?పురం పాఠశాల హెచ్.ఎమ్ హాజీ మస్తాన్ వలి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తన తల్లి సుభాషిణికి ఉపాధ్యాయుడు చిన్నపరెడ్డి అందిస్తున్న నివాళి ఎంతో గొప్పదని ప్రశంసించారు. అనంతరం జలదుర్గం హరిజనవాడ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తినడానికి అవసరమైన ప్లేట్లు, పలకలు, నోటుపుస్తకాలు, పెన్సిల్ లు, రబ్బర్లు , షార్ప్ నర్ లు, క్రేయాన్లు, స్కేళ్ళు , బాక్స్ లు,బలపాల బాక్స్ లు,కాపీ రైటింగ్ బుక్స్, లైబ్రరీ పుస్తకాలు, మరియు టీచింగ్ లెర్నింగ్ కాన్సెప్ట్ తో గల చార్ట్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యం.ఈ.ఓ వెంకటేష్ నాయక్, దాతలు చిన్నపరెడ్డి మరియు జీవిత, పాఠశా ల హెచ్.ఎమ్ ప్రియాంక, ఉపాధ్యాయులు వెంకట్ నాయక్, రాంపుల్లారెడ్డి, హాజీ మస్తాన్ వలీ, మధుసూధన్, సీఆర్పీ లు రాంబాబు,నవీన్ పాల్గొన్నారు.

## మందక కృష్ణకు పద్మశ్రీ అవార్డు పట్ల ఆళ్లగడ్డలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు...

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 28 పల్లె వెలుగు :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక ృష? మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించడం పట్ల ఆళ్లగడ్డ తాలూకా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా చేరుకొని పూలమాలలు వేసి, టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎం ఎస్ పి నంద్యాల జిల్లా అధ్యక్షుడు కత్తి ఓబులేసు మాట్లాడుతూ 1994 వ సంవత్సరంలో తమ ఉద్యమం ప్రారంభమైందని 30 సంవత్సరాల సుదీరె కాలం పాటు అన్నగారిన వర్గాల అభ్యున్నతి



కోసం పనిచేసిన తమ నాయకుడు మందక ృష?కు అరుదైన గౌరవం ఇచ్చి ప్రోత్సహించిన ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధికార ప్రతినిధి ఏపీ ఓబులేసు, ఎం ఈ ఎఫ్ తాలూకా అధ్యక్షుడు బాలరాజు, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, తాలూకా ఉపాధ్యక్షుడు ఘన మద్దిలేటి, గౌరవాధ్యక్షుడు బ్రహ్మం, సంఘం నాయకులు ఎమ్మెస్ ఓబులేసు, మద్దిలేటి, గోపాల్ రవి, నరసింహులు, బాల లింగం, బాలస్వామి, అంబేద్కరిస్ట్ లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణంలో 30 యాక్ట్ ను వెంటనే ఎత్తివేయాలి. సిపిఐ

**పోలీసు యంత్రాంగం నూతన చట్టాలు చేస్తున్నట్లు ఉండడం దుర్మార్గం. సిపిఐ**




**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 . పల్లె వెలుగు** నంద్యాల పరిధిలో 30 యాక్టును పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ పోలీస్ యంత్రాంగం నంద్యాల జిల్లాలో ఎన్నడూ లేటటువంటి నూతన చట్టంలాగా తీసుకురావడం దుర్మార్గమని వెంటనే 30 యాక్ట్ ను తొలగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. మాట్లాడుతూ నంద్యాల జిల్లా లో ఏ.ఎస్పి.మందా జావిలి నంద్యాల పట్టణంలో నూతన చట్టం లాగా ప్రకటన చేస్తూ నంద్యాల పరిధిలో 30 ఆక్ట్ అమల్లో ఉంటుందని ఎలాంటి ప్రదర్శనలు ఆందోళనలు చేయరాదని తెలపడం. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ప్రజాస్వామిక పద్ధతికి వ్యతిరేకమని వారన్నారు.దేశంలోరాజ్యాంగం కల్పించిన హక్కు, సభలు , నిరసన తెలిపే హక్కులు ఉంటాయని వాటి ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేసేందుకు ఉంటాయని రాజ్యాంగ విరుద్ధంగా నంద్యాల పోలీస్ యంత్రాంగం నూతన వరవడిని తీసుకురావడం వల్ల రాజ్యాంగ హక్కులను హరించడమేనని సమస్యల పరిష్కారం పోలీసు వారు చేస్తారా అని ప్రశ్నించారు.నంద్యాల జిల్లాలో ముఖ్యంగా నంద్యాల పట్టణంలో ఎలాంటి శాంతి భద్రతలు విఘాతం కలిగేటన్ని చర్యలు, ఉద్యమాలు లేవని . ప్రజలకు ఆటంకం కలిగే పద్ధతిలో కూడా ఉద్యమాలు ఉండవని పట్టణంలో ఎలాంటి సంఘటనలు జరిగిన గతంలో ఉన్న దశాబ్దాల నుండి పట్టణంలో ప్రశాంత వాతావరణము ఉందని . ఇలాంటి పరిస్థితుల్లో అనవసరంగా పోలీసు యంత్రాంగం30 ఆక్ట్ పెట్టి ప్రజా సమస్యలను పరిష్కారం కొరకు చేయబోయే ఆందోళనలు చేయకుండా అడ్డుకోవడమేనని ప్రజాస్వామ్య హక్కులను హరించేటువంటి ఇటువంటి యాక్టు ను వెంటనే ఆపాలని లేనిపక్షంలో వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి వస్తుందని పై నాయకులు హెచ్చరించారు.

# ప్రతి గడపకు భారత రాజ్యాంగం గ్రంధం చేరాలి

**- ఆకుమాళ్ళ రహీమ్**



**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 . పల్లె వెలుగు** భారత రాజ్యాంగం కనీస అవగాహన అనే అంశంపై స్థానిక వైఎస్ నగర్ లోని కస్తూర్బా గాంధీ స్కూల్ నందు ప్రిన్సిపాల్ రమ దేవి ఆధ్వర్యంలో జరిగిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి మెమోంటోలోనూ ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమళ్ళా రహీమ్,జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న కుమారి అందజేసారు.రాష్ట్ర ఉపద్యక్షుడు ఆకుమల్ల రహీమ్ మాట్లాడు తూ 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందరమ్ముగా విద్యార్థినులకు భారత రాజ్యాంగం మీద అవగాహన కల్పిస్తూ, చైతన్య వంతులు చేసే కార్యక్రమములో భాగంగా కస్తూర్బా గాంధీ స్కూల్ నందు కూడా నిర్వహించారు.విద్యార్థి దశ నుండే భారత రాజ్యాంగం మీద అవగాహన కార్యక్రమాలు చేపట్టి వారి పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగం గురించి కూడా చేర్చి బోధించాలని మా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము .నేటి యువతకు దేశం పట్ల,సమాజం పట్ల సరి ఐన అవగాహన లేని కారణం చే సమాజంలో ఎన్నో దురెటనలు జరుగుతూ ఉన్నాయి.అందుకే విద్యార్థి దశ నుండే భారత రాజ్యాంగం లో వ్రాసుకున్న విధముగా పౌరుల ప్రాథమిక హక్కులు,భాధ్యతలు,విధులు గురించి,దేశభక్తి గురించి అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో సామాజిక దురెటనలు జరగకుండా నివారించ వచ్చు అని భావించి మేము మా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక ద్వారా వివిధ పాఠశాలల లో రాజ్యాంగం కనీస అవగాహన అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.రాజ్యాంగం గురించే ఎందుకు అవగాహన పొందాలి అంటే కారణం భారత దేశం లోని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్థానిక ప్రభుత్వాలు అన్ని కూడా రాజ్యాంగాన్ని అనుసరించే పాలన సాగిస్తున్నాయి . మరి ఆ పాలన సక్రమంగా చేస్తున్నారా,లేదా అని పర్యవేక్షించాల్సిన భాధ్యత భారత ప్రజలది.అందుకే రాజ్యాంగంలో ప్రజలే యజమానులు పాలకులు అందరూ ప్రజా సేవకులు అని వ్రాసుకున్నాము.పాలకులు సక్రమంగా పరిపాలన చేస్తున్నారా లేదా అని తెలియాలి అంటే భారత రాజ్యాంగం గురించి అవగాహన పొందితేనే తెలుస్తుంది.అందుకే ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం గురించి కనీస అవగాహన కల్గి ఉండాలి అన్నదే మా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక లక్షం.అందుకే ప్రతి గడపలో భారత రాజ్యాంగం గ్రంధం ఉండాలి అని ఆ కుమాళ్ళ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రహీమ్, జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న కుమారి,పట్టణ కోశాధికారి నీలిమ,స్కూల్ ప్రిన్సిపాల్ రమ దేవి,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ పై అవగాహన సదస్సు





**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 పల్లె వెలుగు** ):నంద్యాల రామక ృష? డిగ్రీ కళాశాలలో 6 రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం యొక్క రిసోర్స్ పర్సన్లు ప్రొ.ఎల్.వేణుగోపాల్ రెడ్డి మరియు డాక్టర్ శైలజ ,ప్రొ.ఎల్.వేణుగోపాల్ రెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తూ పరిశోధన యొక్క ప్రాముఖ్యతను మరియు వ్యాసాల ప్రచురణ ఎంత ముఖ్యమో కూడా వివరించారు. అలాగే జాతీయ విద్యా విధానంపై మరో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచిం చారు. నెప్ సూత్రాలతో పాటు కథనాలను ఎలా ప్రచురించాలనే దాని గురించి వివిధ వ్యూహాలను వివ రించాడు. పరిశోధన ఎందుకు ముఖ్యమో మరియు లెక్చరర్ యొక్క వ్యక్తిత్వ వికాసానికి అది ఎలా ఉపయోగపడుతుందో కూడా వివరించాడు. ప్రొఫెసర్ ఎల్.వేణుగోపాల్ రెడ్డి నుండి అధ్యాపకులు నిజంగా స్ఫూర్తిదాయకంగా మరియు విలువైన అవగాహనలను అందుకున్నారు. అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ .జి.రామ క ృషా?రెడ్డి రామక ృష? డిగ్రీ కళాశాల చైర్మన్, జి. హేమంత్ రెడ్డి మరియు సంస్థ డైరెక్టర్ డిగ్రీ, పీజీ క్యాంపస్‌లోని అధ్యాపకులు కూడా... ప్రొఫె.ఎల్.వేణు గోపాల్ రెడ్డి పరిచయ మాటలు అనంతరం ఎస్కెయూ అనంతపురం నుండి డాక్టర్ శైలజా సెషన్ తీసుకున్నారు. పరిశోధన మరియు సాహిత్య సమీక్ష రకాలు గురించి వివరించారు.. ఆపై ప్రశ్నోత్తరాల సమయం నిర్వహించబడింది మరియు అధ్యాపకుల అభివ ృద్ధి కార్యక్రమం ధన్యవాదాలతో ముగిసింది.

## కూలిన సలీంనగర్ బ్రిడ్జిని పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 .పల్లె వెలుగు** నంద్యాల స్థానిక 35 వ వార్డు సలీంనగర్ నందు గత వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన బ్రిడ్జి నేడు ప్రమాదవశాత్తు కూలిపోవడంతో ఆ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ వారి బ ృందంతో అక్కడికి వెళ్లి కూలిన బ్రిడ్జిని పరిశీలించడం జరిగింది .అనంతరం వారు మాట్లాడుతూ 2017 లో తెలుగుదేశం పార్టీ హయాంలో శాంక్షన్ అయిన బ్రిడ్జిని అనంతరం 2019 లో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం కమిషన్లకు కక్కుర్తి పడి నాసిరకమైన బ్రిడ్జిని నిర్మించడంతో ఈరోజు ఆ బ్రిడ్జి కూలిపోయిందని . అక్కడ జనాలు తిరగకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందన్నారు బ్రిడ్జి తో పాటు దాని ఆనుకోని ఉన్న స్తంభాలు కూడా పడిపోవడంతో పెద్ద పెను ప్రమాదమే తప్పిందని తెలిపారు ఇలాంటి బ్రిడ్జి నిర్మించిన కాంట్రాక్టు పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త సుధాకర్ , టిడిపి వార్డు ఇన్చార్జిలు , నాయకులు , కార్యకర్తలు , ప్రజలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదం-ఒకరి మృతి



**ప్యాపిలి, జనవరి 28పల్లె వెలుగు** మండలం పరిధిలోని పొతుదొడ్డి గ్రామ సమీపంలోని 44 వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుండి కదిరి వెళ్తుండగా కారు అదుపుతప్పి బోల్తా పడటంతో ప్రమాదంలో మహిళ మ ృతి చెందింది. మ ృతురాలు శ్రీలత (38)గా గుర్తించారు. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 28పల్లె వెలుగు** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బాధితులకు అందజేశారు ఉయ్యాలవాడ మండలం అల్లూరు గ్రామానికి చెందిన మల్లు రమాదేవికి 97 వేల రూపాయలు సిరివెళ్ల మండలం వకిందిన్నె గ్రామానికి చెందిన తోకల మాధవికి 40 వేల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వారికి అందజేశారు ఈ సందఠరేగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తీసుకున్న బాధ్యత కుటుంబ సభ్యులందరూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు సీఎం చంద్రబాబు నాయుడు కు క ృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి టిడిపి నాయకులు పాల్గొన్నారు

# నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన ఎంఏ షరీఫ్





**నంద్యాల . జనవరి 28 .పల్లె వెలుగు** ):ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులు ఎంఏ షరీఫ్ పర్యటనలో భాగంగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆధ్వర్యంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు అసెంబ్లీ నియోజకవర్గ నాయకులతో బూత్ ఇంచార్జ్ లు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో నిర్వహించారు .ఈ సందఠరేగా ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ నంద్యాల ప్రజలకు ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని వైఎస్ఆర్సిపి పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కున్నారని భౌతిక దాడులు చేసిన తట్టుకొని తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడి పార్టీని గెలిపించారన్నారు .అనంతరం ఇమాములు , మౌజోన్ ల సమస్యల పరిష్కరిస్తామని , అలాగే మైనార్టీ సమస్యలను పరిష్కరించి వారి అభివ ృద్ధికి క ృషి చేస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు , బూతు ఇన్చార్జిలు , అభిమానులు , ముస్లిం మైనార్టీ నాయకులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# చిలకలూరు గ్రామంలో పశువులపాక దగ్ధం.

### 30 గొర్రెలు పొట్టేలకు తీవ్ర గాయాలు

### సుమారు 2 లక్షల దాకా నష్టం



**రుద్రవరం ప్రతినిధి జనవరి 28 పల్లె వెలుగు** 0ంత మండలంలోని చిలకలూరు గ్రామంలో సోమవారం రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో పశువుల పాక దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు 2 లక్షల విలువచేసే గొర్రెలు పొట్టేళ్లకు తీవ్ర గాయాలైనట్లు రైతు వాపోయారు. గ్రామానికి చెందిన వెంకటరమణ అనే రైతు పశు వుల పాకలో తనకున్న గొర్రెలు పొట్టేలను కట్టివేసి ఉంచారు. రాత్రి సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించి పశువులపాక పూర్తిగా కాలిపోయిందని గ్రామస్తులు తెలిపారు. ఈ ప్రమాదంలో రైతుకు తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరారు.

## జాతీయస్థాయి చపక్ తక్రాపోటీలకు కావ్య శ్రీ ఎంపిక





**దొర్నిపాడు జనవరి 28 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న కావ్య శ్రీ అనే విద్యార్థిని జాతీయస్థాయి జూనియర్ చపక్ తక్రా క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు, ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 ,17 తేదీలలో ప్రకాశం జిల్లా పొదిలిలో జరిగిన రాష్ట్రస్థాయి లో జరిగిన జూనియర్ చెప్పక్ తక్రాపోటీలలో కావ్య శ్రీ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు జాతీయ స్థాయికి ఎంపికైన కావ్య శ్రీ నెల 28 నుండి ఫిబ్రవరి రెండో తేదీ వరకు నంద్యాల జిల్లా రామక ృష? పీజీ కళాశాల ఇండోర్ స్టేడియం లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడానికి క ృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయ బ ృందం అభినందనలు తెలిపారు

## నాడు బీడు భూములు.. నేడు పచ్చని పొలాలు...

### కనుచూపు మేర పచ్చని పొలాలు...

### ఏఓ పవన్ కుమార్..





**వెలుగోడు జనవరి 28 పల్లె వెలుగు** వెలుగోడు మండలం రబి వరి పంట సాధారణ విస్తీర?ం 4336 ఎకరాలు కాగా ఇప్పటికే 6155 ఎకరాలు పంట సాగు చేశారని వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ..రైతులు వరి సాగుపైనే ద ృష్టి పెట్టడంతో గ్రామాల్లో ఎటు చూసినా పచ్చని వరి పంటపొలాలు కనుచూపు మేరలో కనిపిస్తున్నాయి. సాధారణ విస్తీరా?నికి మించి వరి మరియు జొన్న పంట సాగు చేశారు. మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న బీడు భూముల సైతం పంటపొలాలుగా మారాయి. కాలానికి అనుకూలంగా వ్యవసాయ అధికారుల సూచనలు వెలుగోడు రిజర్వాయర్ నందు నీటి లభ్యత ఉన్నందున బోరుబావులు రీచార్జ్ కావడం వలన రైతులు బీడు భూములను పంట పొలాలుగా మార్చుకున్నారు. వెలుగోడు మండలం రబి పంటల సాధారణ విస్తీర?ం 8953 ఎకరాలు కాగా 8953 ఎకరాలతో పాటు 755 బీడు భూములు సాగు చేశారు. మండలంలోని వెలుగోడు వేల్పనూరు గుంతకందాల బోయిరేవుల మోత్కూరు గ్రామాలలోని బిడు భూములలో రబి వరి మరియు మొక్కజొన్న సాగు చేశారాని ఏఓ తెలిపారు.

# 20 సూత్రాల కార్యక్రమాల అమలును పటిష్టంగా నిర్వహించండి






## -లక్ష్యసాధనలో వందశాతం ఫలితాలు సాధించాలి
## -20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్

**నంద్యాల బ్యూరో. జనవరి 28 . పల్లె వెలుగు** ):స్వరా?ంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్య సాధన దిశగా కేంద్ర ప్రాయోజిత పథకాలు మరియు ప్రాజెక్టుల అమలు పటిష్టంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని 20 సూత్రాల ఫార్ములా కమిటీ చైర్మన్ లంకా దినకర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో 20 సూత్రాల కార్యక్రమాల అమలుపై వివిధ శాఖల జిల్లా అధికారులతో చైర్మన్ సుదీర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, సిపిఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై జిల్లా అధికారులు సమన్వయంతో పటిష్టంగా అమలు చేసి స్వరా?ంధ్ర 2047 లక్ష్యసాధనకు క ృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు నిర్లక్ష్యం చేసి సరిగ్గా పనిచేయకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అధిక భారం పడిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుని కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వికసిత్ నంద్యాల జిల్లాగా రూపుదిద్దేందుకు అధికార యంతరంగం క ృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద 113 కోట్ల రూపాయలకు గాను 92 కోట్లు ఖర్చు పెట్టారని ఇంకా 21 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని నిధులు మురిగిపోకుండా ప్రణాళిక విధంగా ఖర్చు చేయాలని అధికారులను ఆదేశించారు. గత ఐదు సంవత్సరాలలో మెటీరియల్ కాంపోనెంట్ వ్యయంలో తేడాలు ఉన్నందున విచారణ చేయాల్సిందిగా చైర్మన్ జిల్లా కలెక్టర్ ను సూచించారు. ఉపాధి వేతన దారుల కూలీ 300 రూపాయలు అయితే జిల్లాలో సగటున 246 రూపాయలు మాత్రమే వుందని దినసరి సరాసరి రేటును పెంచేందుకు సరైన చర్యలు తీసుకోవాలన్నారు.జల జీవన్ మిషన్ కింద బోర్లపై ఆధారపడకుండా దీరకాలికంగా నీటి వనరుల లభ్యత ఉందో దాని ఆధారంగా జలజీవన్ మిషన్ పనులు పూర్తి చేయాలన్నారు. 400 కోట్లతో 1568 పనులు ప్రారంభించగా అందులో 1203 పనులు రద్దు చేసిందన్నారు. చేపట్టిన పనుల నాణ్యత పై పరిశీలించాలని చైర్మన్ సూచించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద గ్రామాలలో రహదారి రహదారుల నిర్మాణాల పనులు వేగంగా జరగాలన్నారు. స్వయం సహాయక బ ృందాల మహిళలను లక్షాధికారులు చేయాలన్న లక్ష్యంతో లక్పతి దీధిస్ పథకంలో భాగంగా జిల్లాలో 86,799 మందిని లక్షాధికారులుగా మార్చేటువంటి కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన సంబంధించి 46,626 గ ృహాలు మంజూరు కాగా ఇప్పటికీ 27,126 ఇల్లు పూర్తయ్యాయని, పూర్తి చేసిన కాలనీల్లో జీవనానికి అవసరమయ్యేలాగా విద్యుత్, నీరు, రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పి ఎం ఏ వై గ్రామీణ ప్రాంతాలలో 12,689 గ ృహాలకు గాను 2822 పూర్తయ్యాయని, 11680 టీట్కో గ ృహాలకు గాను పూర్తయిన 5000 గ ృహాలను లబ్ధిదారులు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను ప్రభుత్వానికి నివేదించి పనులు చేపట్టాలన్నారు.పట్టణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీటి సరఫరా కోసం అమ ృత్-1 కింద 158 కోట్ల అంచనాలతో కేటాయించిన 98 పనులకు గాను 144 కోట్లు ఖర్చు చేసారని పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అమ ృత-2 కింద మంజూరైన నిధులను సద్వినియోగపరిచి గతంలో పూర్తికాని పనులను కూడా పూర్తి చేయాలన్నారు. నంద్యాల పట్టణంలో 72,000 గ ృహాలకు గాను 69 వేల గ ృహాలు కొళాయి కనెక్షన్లు ఉన్నాయని మిగిలిన వాటికి కూడా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. డోన్ మున్సిపాలిటీలో అమ ృత్-2 ద్వారా నీటి సరఫరా కోసం 23.56 కోట్లు, బేతంచెర్ల లో 45 కోట్లు కేటాయించారని పనులు వేగవంతం చేసి త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లను ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వేగాన్ని పెంచడంతో పాటు స్వయం సహాయక బ ృందాల సభ్యులతో అనుసంధానం చేసి గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు ఈ పథకం కింద ఇప్పటి వరకు 82,414 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయన్నారు. పీఎం కుసుం ద్వారా నాణ్యమైన, నిరంతరాయ వ్యవసాయ విద్యుత్ సరఫరా కోసం ప్రవేశపెట్టిన పథకంపై ప్రత్యేక ద ృష్టి సాధించాలని చైర్మన్ ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద గత ఐదు సంవత్సరాల్లో నష్టపోయిన రైతులకు ఆర్థిక ప్రయోజనాలు అందలేదన్నారు. ప్రతి యూరియా బ్యాగ్ పై 2000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. జిల్లాలో సంవత్సరానికి లచ్చుమెట్రీ టన్నుల యూరియా పైన సబ్సిడీ అందుతోందని చైర్మన్ వివరించారు.నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ దేవాలయాలను పర్యాటక రంగానికి అనుసంధానం చేసి స్పిరిచువల్ టూరిజం సర్క్యూట్ గా అభివ ృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని నల్లమల్ల అడవులలో వైల్డ్ లైఫ్ సెంచురీ, జంగిల్ సఫారీ కి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి పర్యాటక రంగాన్ని అభివ ృద్ధి చేయాలని సూచించారు. జిల్లాలోని 11300 వీధి వ్యాపారస్తులకు రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. పీఎం విశ్వకర్మ 18 రకాల చేతివ ృత్తుల పనివారలకు కూడా రుణాలు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని ఎల్డీఎం ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల పనితీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రగోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలంలో పనులు లేక కూలీలు వలస వెళుతున్నారని ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల జిల్లా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో సిద్దేశ్వరం వద్ద క ృషా? నదిపై తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యారేజ్ నిర్మిస్తే సంగమేశ్వరం వద్ద క ృషా? నదిలో సుమారు 60 టీఎంసీల నీరు నిలువ ఉంచుకోవచ్చని దీంతో నంద్యాల జిల్లాతో పాటు రాయలసీమ ప్రాజెక్టులకు సాగు, తాగునీరు అందుతుందన్నారు. ఈ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యారేజ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ పథకాల నిధులు దుర్వినియోగం కాకుండా నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. జిల్లాల పునర్విభజనలో నంద్యాల జిల్లాకు అన్యాయం జరిగిందని అన్ని రంగాలలో అభివ ృద్ధికి నిధులు మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాలలో తనిఖీ నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే వారి లైసెన్సులు రద్దు చేస్తాం



**రుద్రవరం ప్రతినిధి జనవరి 28 పల్లె వెలుగు** మంగళవారం నాడు మండలంలోని ఆలమూరు గ్రామంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ కె రామ్మోహన్ రెడ్డి మరియు రుద్రవరం మండల వ్యవసాయ అధికారి శ్రీ బీవీ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఎరువులు దుకాణాలలో స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్లు, ఈ పుస్తకాలు, ఈపాస్ మిషన్లోని ఎరువులు నిలువలను తనిఖీ చేశారు. దుకాణంలోని యజమానులు తప్పనిసరిగా రైతులు కొనుగోలు చేసిన ఎరువులు మరియు పురుగు మందులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని సూచించారు. రసాయనిక ఎరువులను ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని తెలిపారు. ఎరువులు అధిక ధరలకు విక్రయించరాదని, అలాగే ప్రతిరోజు జరిగిన అమ్మకాలను సాయంత్రం లోపు స్టాక్ రిజిస్టర్ లో అమ్మకాలు నమోదు చేయాలని, ప్రతి దుకాణదారుడు వేయింగ్ మిషన్ ద్వారా తూకం వేసి సరైన పరిమాణంలో ఎరువులు ఉన్నాయో లేదో సరిచూసుకొని రైతులకు ఇవ్వాలని తెలిపారు. స్టాక్ రిజిస్టర్ లో ఉన్న నిల్వలకు ఈపాస్ మిషన్లో ఉన్న నిల్వలకు తేడా ఉన్నట్టు గమనించారు రసాయనిక ఎరువులన అమ్మిన వెంటనే ఈ పాస్ మిషన్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ఎరువులు అధిక దరకు అమ్మినట్లయితే చట్టపరంగా వారి యొక్క లైసెన్స్ రద్దు చేయబడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజు విలేజ్ విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



# మానసిక వికలాంగులకు అన్న ప్రసాదం వితరణ



**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 . పల్లె వెలుగు** నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిఎంహెచ్వో ఆదేశాల మేరకు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సదరన్ క్యాంపు సందరరేగా మానసిక వికలాంగులకు మరియు కంటి పరీక్షలకు వచ్చినటువంటి వారికి నంద్యాల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి డాక్టర్ కాంతారావు నాయక్ హాజరై అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారని నంద్యాల జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రొక్కం నాగేశ్వర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి యాకూబ్, గౌరవ సలహాదారులు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బాలుడు, సోహెల్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు మరియు మధు, ఉబేదుల్లా, నయూమ్, అల్తాఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.



# తిరుపతి స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి





## జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ .ఎస్ లి

**తిరుపతి, చీఫ్ బ్యూరో జనవరి 28 పల్లె వెలుగు** స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో జరుగుతున్న అభివ ృద్ధి పనులు మరింత వేగంగా నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, స్మార్ట్ సిటీ చైర్మన్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు.

మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరం నందు తిరుపతి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, స్మార్ట్ సిటీ పై ఎన్ ఇ సి కంపెనీ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుతున్న అభివ ృద్ధి పనులు నిర్దేశిత సమయంలోపు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. పూర్తి అయిన పనులకు నిధులు విడుదల చేసి వెంటనే పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. పెండింగ్ లో వివిధ దశలలో ఉన్న ప్రాజక్టుల పనులలో పురోగతి ఉండాలని తెలిపారు. నగరంలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం నిర్మాణ పనుల కూడా నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జి. ఎం. చంద్రమౌళి,ఎన్ ఇ సి ప్రతినిధులు ప్రదీప్, జమాల్, అంబర్, ఫణి కుమార్, కెల్ట్రాన్ సతీష్, ఏఇకామ్ ప్రతినిధిలు బాలాజీ, చంద్రా రెడ్డి, హేమ, ఎస్ ఈ శ్యాంసుందర్, ఈ ఈ చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఆళ్లగడ్డలో ఘనంగా లాలా లజపతిరాయ్ జయంతి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 28పల్లె వెలుగు** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు పంజాబీ కేసరి లాల్ లజపతిరాయ్ జయంతిని ఆళ్లగడ్డలో మంగళవారం ఘనంగా నిర్వహించారు అప్పుస్మా సంఘం ఆళ్లగడ్డ యూనిట్ అధ్యక్షులు ఆధ్వర్యంలో లజపతిరాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ పాత్రలో లాలాల జపతిరాయ్ వీరోచిత పాత్రను ఆయన చేసిన త్యాగాలను విద్యార్థులు మరువరాందని ఆయన తెలిపారు వారి త్యాగాలను గుర్తు చేసుకోవాలన్నారు

# నంద్యాల 167కే నేషనల్ హైవే భూ సేకరణ సర్వేను అడ్డుకున్న రైతులు





**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 .పల్లె వెలుగు** ):రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, గ్రామ సభ లో ప్రభుత్వం ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసినా,రైతుల విన్నపాన్ని ఏ మాత్రం లెక్క చేయకుండా నేషనల్ హైవే అధికారులు 167 కె రహదారి కోసం బలవంతంగా భూసేకరణ చేయుటకు రావటాన్ని వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఎం ల ఆధ్వర్యంలో కానాల, రైతు నగర్ గ్రామాల రైతులు మంగళవారం నాడు సర్వే చేయకుండా అడ్డుకున్నారువందలాది మంది పోలీస్ బందోబస్తుతో సర్వే అధికారులు, రెవెన్యూ అధికారులు సర్వే చేయడాన్నిఅడ్డుకున్నారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, సిపిఎం మండల కార్యదర్శి వి, బాల వెంకట్, రైతు నగరం, కానాల గ్రామ రైతు పెద్దలు శంకరావ్, గాండ్ల మనోహర్, తెలుగు చిన్నమ్మ, ప్రభాకర్ ల ఆధ్వర్యంలో రైతులందరూ సర్వే పనులను అడ్డుకున్నారు. సందరరేగా నేషనల్ హైవే సర్వే అధికారులు, రెవిన్యూ అధికారులు ఖచ్చితంగా సర్వే పనులు చేపట్టాలని చెప్పగా గతంలో ఎంపీ గారికి, జిల్లా కలెక్టర్ కి, నేషనల్ హైవే జిల్లా మరియు జాతీయ అధికారులకు అనేక వినతి పత్రాలు సమర్పించి పేద ,మధ్యతరగతి రైతులకు ఎక్కువ నష్టం కలగకుండా, నిర్వాసితుల సంఖ్య తగ్గే విధంగా, సేకరణకు అవసరమైన రైతుల భూమి విస్తీర?ం తగ్గే విధంగా ఇప్పటికే ఉన్న ప్రభుత్వ రహదారి స్థలాన్ని ని జాతీయ రహదారికి ఉపయోగించుకోవాలన, ప్రత్యామ్నాయ పద్ధతిలో తగిన సూచనలు చేసి , ఆ భూమిలో భూ సేకరణ చేయమని అందుకు గ్రామంలో గ్రామ సభ నిర్వహించమని, 2013 భూ సేకరణ చట్టం అమలు చేయమని కోరిన ఏమాత్రం పట్టించుకోకుండా మళ్లీ సర్వేకు రావడానిఎన్నో వారు వ్యతిరేకించారు. ఇప్పటికైనా సర్వే అధికారులు పెగ్ మార్కింగ్ పేరుతో రైతుల పచ్చని పొలాల్లో పోలీసులతో బలవంతంగా భూ సేకరణ చేపట్టితే రైతాంగం తీవ్రంగా నష్టపోతారు. కావున సర్వే పనులు జరుపుకోకుండా వెనక్కి వెళ్లాలని వారు కోరారు. ఆందోళన చేస్తున్న రైతాంగానికి మద్దతుగా టిడిపి నాయకులు భూమా బ్రహ్మానంద రెడ్డి రైతుల వద్దకు వచ్చి నిన్ను హైవే అధికారులతో మాట్లాడడం జరిగింది. గత ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల భూముల కాపాడడం కోసం పేద మధ్యతరగతి రైతులు భూముల్లో సర్వే చేయించిందని, వాటిని మార్చి రైతు లు ప్రతిపాదిస్తున్న ప్రభుత్వ భూముల్లో జాతీయ రహదారి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకోసం వెంటనే ముఖ్యమంత్రి తో కూడా మాట్లాడి రైతులకు నష్టం కలగకుండా చూస్తామని. అందుకు కొంత సమయం అధికారులు ఇవ్వాలని అప్పటివరకు సర్వే పనులను ఆపాలని రైతులందరూ కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెంకటేశ్వర్లు, సాకలి మద్దిలేటి, శీను, టిడిపి నాయకులు గుర్నాథ్ రెడ్డి, జమాల్ తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# వికశిత భారత్ లక్ష్యంగా విద్యార్థీ, యువత పనిచేయాలి.




## -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల అగ్రికల్చర్ . జనవరి 28 .పల్లె వెలుగు** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ల విజన్ కు అనుగుణంగా వికసిత భారత్ లక్ష్యంగా విద్యార్థులు, యువకులు పనిచేయాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు.మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఆవరణలో భారత రిపబ్లిక్ డే ఉత్సావాలను పురస్కరించుకొని జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో ప్రతిభ చూపిన శీలం హిమబిందు, షేక్. అమీర్ హుసేన్ లను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ ఇటీవల జాతీయ స్థాయి యువజనోత్సవాలలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రతిభా పోటిల్లో నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి శీలం హిమబిందు భవిష్యత్ కోసం మౌళిక సదుపాయాలు నిర్మించడం అన్న అంశం పై, షేక్. అమీర్ హుసేన్ భారత దేశాన్ని ప్రపంచశక్తి గా మార్చడం అన్న అంశంపై ఇద్దరు నంద్యాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయిలో అవార్డు సాధించడం గర్వకారణం అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభినందించారు.

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రాలు వెల్లువ



**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 .పల్లె వెలుగు** ):ఎంపీ శబరమ్మా మా వినతులు తీసుకొని అధికారుల ద్వారా పరిష్కారం చూపించు అంటూ మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ కు జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది భాధితులు వినతి పత్రాలతో తరలిరావడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయం కిటకిటలాడింది. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రాలు ఇచ్చేందుకు భాధితులు పోటీ పడడంతో తీవ్ర వత్తిడి కావడంతో పరిస్థితిని గమనించిన నంద్యాల త్రీ టౌన్ సి ఐ కంబగిరి రాముడు పోలీస్ బందోబస్తూ మధ్య ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భాధితుల నుంచి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు అందించారు. ఆత్మకూరు మండలం ముష్టపల్లె, సిద్ధపల్లె, పెద్ద అనంతపురం గ్రామస్థులు కర్నూలు – గుంటూరు జాతీయ రహదారి నిర్మాణం వల్ల మా గ్రామాలకు ప్రస్తుతం ఉన్న రహదారి మూసుకుపోతుందని, మండల కేంద్రం ఆత్మకూరుకు వచ్చేందుకు అదనంగా మూడు కిలోమీటర్లు దూరం చుట్టూ తిరిగి వెళ్లి, రావాల్చి వస్తుందని నేషనల్ హై వే అధికారుల ద్వారా మా గ్రామాల సమస్యకు పరిష్కారం చూపాలని, నంద్యాల మండలం అయ్యాలూరిమెట్ట వద్ద 167 కే జాతీయ రహదారి నిర్మాణంలో ఇల్లు, స్థలాలు జీవనధారం కోల్పోతు న్నామని, ముళ్ల చెట్లతో ఉన్న చక్కెర ఫ్యాక్టరీ భూములకు గజం రూ. 5000 వేలు, 40 ఏళ్లుగా నివాసం ఉన్న మా పక్కా ఇళ్లకు గజం రూ. 1500 లు ఇవ్వడం అన్యాయం అని మాకు పరిహారం పెంచి ఇప్పించాలని అయ్యలూరు మెట్ట భాదిత మహిళలు ఎంపీ శబరి కి వినతి పత్రం అందించారు. నేతాజీ సుభాస్ చంద్రబోస్ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు డి పి మస్తాన్ వలి ఆధ్వర్యంలో దివ్యాంగులు జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ వారు అర్హులైన వికలాంగులకు బ్యాటరీ సైకిల్లు, వినికిడి మిషన్లు, చేతి కర్రలు, సెల్ ఫోన్లు, ల్యాఫ్ ట్యాప్ లు తదితర ప్రభుత్వం అందించేవి ఇవ్వడం లేదని వాటిని ఇప్పించి దివ్యాంగులకు మనో దైర్యం కల్పించాలని ఎంపీ శబరి కి వినతి పత్రం అందించారు. ఇలా గ్రామ సమస్యలు, వ్యక్తిగత, ప్రభుత్వం నుంచి రావాల్చిన నిధుల బకాయి తదితరు సమస్యలు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి వినతి పత్రాల రూపంలో భాధితులు అందించారు. మీ అందరికి అధికారుల ద్వారా దశల వారిగా పరిష్కారం చూపుతానని ఎంపీ శబరి భరోసా ఇచ్చారు.



# మురుగునీరు సజావుగా వెళ్లేలా చెత్త తొలగించండి.

## కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 28 పల్లె వెలుగు** నగరంలో అన్ని కాలువల్లో మురుగునీరు సజావుగా వెళ్లేలా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని ఖాదీకాలని, ప్రకాశం పార్కు రోడ్డు, శివజ్యోతి నగర్ తదితర ప్రాంతాలను కార్పొరేటర్లు శేఖర్ రెడ్డి, అనీష్, ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని మురుగునీటి కాలువల్లో చెత్త వల్ల నీరు ఆగి పోతున్నాయని అన్నారు. దీని వలన దోమలు పెరిగిపోతున్నాయనే పిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. కాలువల్లో చెత్త ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. అక్కడక్కడ పెద్ద కాలువల్లో గ్యాంగ్ వర్క్ చూపించాలని అధికారులకు సూచించారు. పాడైన కాలువలు మరమ్మతులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలనే ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు, ప్రజలు మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని, కాలువల్లో వేయొద్దని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రమణ, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.



# అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**చాగలమర్రి. జనవరి 28 .పల్లె వెలుగు** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో గుండా సురేష్ ధర్మపత్ని ప్రసన్న గార్ల గారాల పట్టి గుండా మోక్ష శ్రీ మొదటి సంవత్సరం పుట్టినరోజు సందరరేగా నగళ్ళపాడు గ్రామంలోని వ ృద్ధాశ్రమంలో వ ృద్ధులకు అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుండా సురేష్ ధర్మపత్ని ప్రసన్న , మోక్ష శ్రీ , శశాంక్ , జూటూరు సుబ్రమణ్యం ధర్మపత్ని సుబ్బలక్ష్మి , లక్ష్మిదేవి , వల్లంకొండు సాయి సుదర్శన్ రావు, కాశి , కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# పాములపాడు లో టిడిపి మైనారిటీ నాయకులు



**పాములపాడు జనవరి 28 పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ చైర్మన్ ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులు ఎం.ఏ.మహమ్మద్ షరీఫ్, ఏపీ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ ల ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా వారు పాములపాడులోని, కేజీ.రోడ్డు ప్రక్కన ఉన్న, హస్మి మసీదులో జోహార్ నమాజ్ తన బ ృందంతో కలిసి చేయడం జరిగింది. నమాజ్ తర్వాత హాస్మి మసీద్ ఇమామ్- మౌలానా షేక్.ఆరిఫ్ భాష, మౌజాన్ షేక్.ముస్తఫా లతో కలిసి మొహమ్మద్ షరీఫ్, ముస్తాక్ అహ్మద్ లు ఇక్కడి జ్ఞాపకాల కోసం ఫోటోలు దిగడం జరిగింది. అనంతరం సీనియర్ జర్నలిస్టు సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.షరాద్దీన్ అలి వారిద్దరిని మర్యాదపూర్వకంగా కలిసి, వైసిపి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా కూడా బెదరక, అదరక మండలి చైర్మన్ గా మీరు సిన్సియారిటీగా పనిచేయడం అనేది చాలా గొప్ప విషయమని మహమ్మద్ షరీఫ్ ని కొరియాడరు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వంలో పోలీసులతో ఎన్ని ఇబ్బందులు పెట్టిన కూడా ప్రజల కోసం ఉద్యమాలు చేసిన మౌలానా ముస్తాక్ అహ్మద్ గొప్ప వ్యక్తి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడానికి, ఎన్ని ఇబ్బందుల పడిన సరే ధైర్యంగా నిలబడిన వీరిద్దరి గొప్ప క ృషికి నేను సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు ఎం.ఏ.షరీఫ్, ఏపీ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ లు మాట్లాడుతూ రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రజలకు ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని వైఎస్ఆర్సిపి పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కున్నారని భౌతిక దాడులు చేసిన తట్టుకొని తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడి పార్టీని గెలిపించారన్నారు. అనంతరం ఇమాముల, మౌజన్ ల సమస్యల పరిష్కరిస్తామని , అలాగే మైనార్టీ సమస్యలను పరిష్కరించి వారి అభివ ృద్ధికి క ృషి చేస్తామని తెలియజేశారు. ఓర్వకల్లుకు పోతూ దారిలో పాములపాడు మండలంలోని, క ృషా?రావుపేట గ్రామ ముస్లిం స్మశాన వాటిక నేషనల్ హైవే ఎన్ హెచ్ 340సి లో పోతున్నదని మాకు ప్రత్యామ్నాయంగా వేరేచోట ప్రభుత్వం భూమి ఇవ్వాలని ముస్లిం సోదరుల కోరిక మేరకు ఎం.ఏ.షరీఫ్, మౌలాన ముస్తాక్ అహ్మద్ లు ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. మీకు ప్రభుత్వం నుండి న్యాయం జరిగే విధంగా చూస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ

కార్యక్రమంలో పాములపాడు, క ృష?రావుపేట గ్రామాల ముస్లిం మైనార్టీ సోదరులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్క జొన్నలో కత్తెర పురుగు నివారణ పై శిక్షణ



**రుద్రవరం ప్రతినిధి జనవరి 28 పల్లె వెలుగు** మండలంలోని ఆలమూరు గ్రామంలో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు కత్తెర పురుగు నివారణ పై మంగళవారం నాడు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ.కె రామ్మోహన్ రెడ్డి మరియు రుద్రవరం మండల వ్యవసాయ అధికారి శ్రీ బి.వి నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు కత్తెర పురుగు నివారణలో భాగంగా తీసుకోవలసిన పలు యాజమాన్య పద్ధతులను రైతులకు క్షుణ?ంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మొక్క జొన్న రైతులు పాల్గొన్నారు.

## కంది పంటను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుంది

**బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్.**



**బేతంచెర్ల జనవరి 28 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం గొర్లగుట్ట గ్రామం లో రైతులతో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నాడు నిర్వహించడం జరిగిందని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ హాజరమాట్లాడారు.ఈ సమావేశం లో కంది పంటను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుంది అని చెప్పడం జరిగింది, దీని కోసం రైతు సేవ కేంద్రం లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించడం జరిగింది. మరియు వ్యవసాయ శాఖ లో జరుగుతున్న కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎఈవో ప్రజ్ఞ మరియు ఎంపీఈవో రాఘవ, రైతులు తదితరులు పాల్గొనడం జరిగింంది



## డోన్ ఎంఎల్ఏ ను కలిసిన ఈవో.



**బేతంచెర్ల జనవరి 28 పల్లె వెలుగు** మంగళవారం నాడు డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిని అలాగే కోట్ల సుజాతమ్మను బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ వైష?వ క్షేత్రం శ్రీ మద్దులేటీ లక్ష్మీ నర సింహ స్వామి దేవస్థానం ఉప కమిషనర్ %ఢ% దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు కోట్ల దంపతులను కర్నూలు లోని వారి స్వగ ృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి శ్రీ మద్దులేటీలక్ష్మీ నరసింహ స్వామి చిత్ర పఠాన్ని అందజేశారు.

## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించండి

**-డిసేబుల్డ్ రైట్స్ వెలోర్ అసోసియేషన్ ఏపీ**



**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 పల్లె వెలుగు** దివ్యాంగులకు మోటార్ఏజ్ బ్యాటరీ సైకిల్స్, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్ , చంక కర్రలు తదితర దివ్యాంగుల సహాయ పరికరాలు అర్హులైన ప్రతి దివ్యాంగుడికి అదేవిధంగా చర్య తీసుకోవాలని డిసేబుల్డ్ రైట్స్ వెలోరే అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి కి నంద్యాలలో స్థానిక కలెక్టర్ ఆఫీస్ నందు వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా డిపి మస్తాన్ వలి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి దివ్యాంగుల సహాయ పరికరాలు అంధక దివ్యాంగులు చాలా ఇబ్బంది పడుతున్నారని, కనీసం జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో కూడా దివ్యాంగులకు ట్రై సైకిల్స్ వీల్ చైర్లు చంక కర్రల కొరత ఉండడంవల్ల దివ్యాంగులకు ఎలాంటి సహాయ పరికరాలు అందడం లేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించి దివ్యాంగులకు న్యాయం చేయాలని ఆయన ఎంపీ కోరారు.స్పందించిన నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి త్వరలో జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖను విజిట్ చేసి దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దివ్యాంగుల సహాయ పరికరాలు అందే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిసేబుల్డ్ రైట్స్ వెలోరే అసోసియేషన్ ఏపీ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ , సహాయ కార్యదర్శి ఎల్లయ్య, సభ్యులు ఖాదర్ బాషా బాల తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ.



**బేతంచెర్ల జనవరి 28 పల్లె వెలుగు** బేతంచెర్ల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఐదుగురు మహిళలకు జీవనోపాధికై కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన కుప్ప శ్రీనివాసులు మరియు మారం ప్రవీణ్ కుమార్ లకు మండల ఆర్యవైశ్య సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేయడమైనది.ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా గోపాల్ కందగడ్డల జనార్ధన్, కార్యదర్శి బచ్చు సుబ్రహ్మణ్యం, కోశాధికారి అనుముల సుధీర్ మరియు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు



## సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేయండి : ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం :



**శిరివెళ్ల:–** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్నటువంటి గ్రామ సచివాలయ కార్యదర్శి మరియు మండల స్థాయి అధికారులు సమస్యల పరిష్కారానికి సత్వరమే క ృషి చేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం పిలుపునిచ్చారు. మండల పరిషత్ అభివ ృద్ధి కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో సి శివమల్లేశ్వరప్ప అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్నటువంటి ప్రజా సమస్యలను ఎంపీటీసీలు సర్పంచులు సమావేశం ద ృష్టికి తీసుకువచ్చారని వాటిని సత్వరమే పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. శిరివెళ్ల మండలం యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ లోని జగనన్న లే అవుట్ కాలనీ లో బోరు సమస్య గత కొన్ని నెలలుగా తీరలేదని నీటి బోరు ప్రైవేటు వ్యక్తిధా లేక ప్రభుత్వానిదో అధికారులు నిర్ధారించి కాలనీ ప్రజలకు నీటిని అందించాలని యర్రగుంట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ శుభాన్ వలి కోరారు. కామినేని పల్లె గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించి గ్రామంలోని మౌలిక వసతులకు పరిసరాల పరిశుభ్రతకు గ్రామ అభివ ృద్ధికి సహకరించాలని సర్పంచ్ మెరువ చిన్న నరసింహారెడ్డి అధికారులను కోరారు. ఎంపీటీసీ జయరామిరెడ్డి మాట్లాడుతూ యర్రగుంట్ల గ్రామంలో స్మాల్ స్టోరేజ్ బ్యాంకులకు పై మూతలు లేవని సంబంధిత అధికారులు మూతలు ఏర్పాటు చేసి నీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్త వహించాలని కోరారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు రబీలో సాగుచేసిన అన్నదాతలకు అందుబాటులో ఉంటూ యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజఫర్ హుస్సేన్,ఎంపీడీవో ఎమ్మార్వో గ ృహ నిర్మాణ శాఖ పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ పశుసంవర్ధక శాఖ వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల నుండి అధికారులు ప్రసంగించి తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## 30 యాక్ట్ ను వెంటనే ఎత్తివేయాలి -సిపిఎం

**నంద్యాల ప్రతినిధి. జనవరి 28 . పల్లె వెలుగు** :నంద్యాల పరిధిలో 30 యాక్టును పెట్టడాన్ని సిపిఎం పార్టీ జిల్లా కమిటీగా వ్యతిరేకిస్తున్నామని పార్టీ జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ పత్రికా ప్రకటనలో తెలిపారు.నంద్యాల జిల్లా ఏఎస్పి మంద జావిలి ప్రకటన చేస్తూ నేటి నుండి నంద్యాల పరిధిలో 30 ఆక్ట్ అమల్లో ఉంటుందని ఎలాంటి ప్రదర్శనలు ఆందోళనలు చేయరాదని తెలిపారు. ఇది రాజ్యాంగ సూర్తికి విరుద్ధమని ప్రజాస్వామిక పద్ధతికి వ్యతిరేకమని వారన్నారు. రాజ్యాంగం కల్పించిన వాక్కు, సభ స్వాతంత్రం, నిరసన తెలిపే హక్కు ఇవన్నీ కూడా హరించడమేనని వారన్నారు.ప్రజలు, ప్రజాసంఘాలు,రాజకీయ పార్టీలు సమస్యల పరిష్కారం కొరకు అధికారులు కు విన్నవించిన పరిష్కారం కానందుననే ఆందోళన ఉద్యమాలు చేస్తున్నారు. సమస్యల పరిష్కారం పోలీసు వారు చేస్తారా అని ప్రశ్నించారు. నంద్యాల జిల్లాలో ముఖ్యంగా నంద్యాల పట్టణంలో ఎలాంటి శాంతి భద్రతలు విఘాతం కలిగేటన్ని చర్యలు, ఉద్యమాలు లేవు. ప్రజలకు ఆటంకం కలిగే పద్ధతిలో కూడా ఉద్యమాలు లేవు. లేదా రాష్ట్రంలో సంక్షోభ పరిస్థితులు గాని, కమ్యూనియల్ ఘర్షణలు గానీ కూడా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో అనవసరంగా 30 ఆక్ట్ పెట్టి ప్రజా సమస్యలను పరిష్కారం కొరకు ఆందోళన చేయకుండా అడ్డుకోవడమేనని వారన్నారు. ప్రజాస్వామ్య హక్కులను హరించేటువంటి ఇటువంటి యాక్టు ను వెంటనే నిలుపుదల చేయాలని వారు ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు టి రామచంద్రుడు, పుల్ల నరసింహ, డి లక్ష్మణ్, బాల వెంకట్ పాల్గొన్నారు.



# సేంద్రియ ఎరువులతో భూసారాన్ని పెంచుదాం.

**అధిక దిగుబడులు సాధిద్దాం.**
**రసాయనిక ఎరువులు**
**వద్దు....సేంద్రియ ఎరువులు ముద్దు.**

**ఆళ్లగడ్డ ప్రతినిధి :-జనవరి 29 పల్లె వెలుగు** రసాయన ఎరువులు వద్దని.. సేంద్రియ ఎరువులు ముద్దని.. సేంద్రియ ఎరువులతోనే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని వినూత్న ఆగ్రోటెక్ ప్రతినిధులు అన్నారు. సోమవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలోని సిరివెళ్ల మండలం గోవిందపల్లి గ్రామంలో వినూత్న అగ్రోటిక్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్ ఏఎస్ఎం .మోహన్ కుమార్, ఎస్ ఓ. మస్తాన్ ,ఎఫ్ఎ వెంకన్న తదితరులు పాల్గొని రైతు సోదరులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వాడటం వలన భూసారం దెబ్బతిని వాతావరణం కలుషితమవుతుందని వారు గుర్తు చేశారు. తద్వారా పంటలకు చీడపురుగులు పెరిగిపోయి దిగుబడి తగ్గిపోతుంది అని పేర్కొన్నారు సేంద్రియ ఎరువులో వాడటం వలన భూసారం పెరగడమే కాకుండా నాణ్యమైన అధిక దిగుబడులను సాధించవచ్చు అన్నారు అందువలన రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని వినుత్న ఆగ్రోటెక్ ఎల్ఎల్ పీ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బిల్లా రాజేష్ యాదవ్ అన్నారు అదేవిధంగా రైతులు పండిస్తున్న వివిధ పంటలలో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రైతు సదస్సు కార్యక్రమంలో నేటి వ్యవసాయంలో రసాయన ఎరువులు మరియు రసాయన మందులు వాడటం నానాటికి పెరిగిందన్నారు వీటి ప్రభావం వల్ల మనకు తెలియకుండానే భూమిలో ఉన్న జీవరాశులపై అధికంగా ఒత్తిడి పెరగడంతో పాటు అధిక రసాయన ఎరువులు వాడటం వల్ల భూమిలోని జీవరాశులలో అతి ముఖ్యమైన సముదాయమైన సూక్ష్మంగా జీవుల పైన పడి వాటి సంఖ్య తగ్గిపోతుంది అన్నారు తద్వారా గణనీయమైన మార్పులు భూమిలో సంతరించుకుని భూమికున్న సహజ గుణాలు మరియు ఆరోగ్య పరిస్థితి నానాటికి క్షమిస్తుందన్నారు తద్వారా రైతుకు పెట్టుబడి విషయంలో అధికమై భారం కూడా పడుతుందన్నారు వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్.బి సంస్థ గత రెండు సంవత్సరాలుగా సేంద్రియ జీవన ఎరువులు అందిస్తుందన్నారు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గడంతో పాటు భూమి సారవంతంగా తయారవుతుందన్నారు"యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## పెనుకొండ అభివృద్ధికి సహకరించండి

### మంత్రులు బాలవీరాంజనేయస్వామి, ఫరూక్ తో మంత్రి సవిత



**అమరావతి చీఫ్ బ్యూరో జనవరి 28 పల్లె వెలుగు** మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎన్ఎండీ ఫరూక్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలో రాష్ట్ర సచివాలయంలో మంత్రులను కలిసి పెనుకొండలో చేపట్టబోయే పలు అభివ ృద్ధి పనులపై ఆమె చర్చించారు. పెనుకొండ నియోజక వర్గంలో పలు సమస్యల పరిష్కారానికి మంత్రుల ద ృష్టికి మంత్రి సవిత తీసుకెళ్లారు. పెనుకొండతో పాటు నియోజక వర్గంలో అయిదు మండలాల్లోనూ అంబేద్కర్ భవనాలు నిర్మాణ విషయమై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ద ృష్టికి తీసుకెళ్లారు. నియోజక వర్గంలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనతో మరమ్మతులు చేపట్టాని తెలిపారు. అనంతరం రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తోనూ మంత్రి సవిత భేటీ అయ్యారు. పెనుకొండలో షాదీ ఖానా అభివ ృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజక వర్గంలో పలు సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యమివ్వాలని ఫరూక్ ను మంత్రి సవిత కోరారు. ఈ భేటీలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## వాలంటీర్లకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలి



వాలంటీర్లను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 5000 రూపాయలు ఇచ్చి శ్రమ దోపిడికి పాల్పడుతుందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గౌరవేతనంతో పదివేల రూపాయలు ఇచ్చి వారి సేవలను మా ప్రభుత్వం వినియోగించు కుంటాం అన్నారు

**డోన్ పల్లె వెలుగు జనవరి 28** ఎన్నికల ముందు వాలంటీర్లకు సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వాలంటరీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డోన్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ వాలంటీర్లను వీధిలోకి తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పదివేల వేతనం ఇచ్చి వాలంటీర్లను ఆదుకోమన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసిన ఏ ఈలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 28 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మంగళవారం రుద్రవరం, సిరివెళ్ల మండలాల నూతన ఎలక్ట్రికల్ ఏ.ఈ.లు మర్యాదపూర్వకంగా కలిశారు. చార్జ్ తీసుకున్న అనంతరం రుద్రవరం ఏఈ సునీల్ కుమార్, సిరివెళ్ల ఏ.ఈ నాగార్జున ఆళ్లగడ్డ ఏ.డి.ఈ రవికాంత్ చౌదరితో కలిసి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను, భార్గవ్ రామ్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ నూతనంగా చార్జి తీసుకున్న అధికారులు ఆయా మండలాలలో విద్యుత్ శాఖ పరంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా క ృషి చేయాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకొని రావాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విజ్ఞప్తి చేశారు.

## ఆళ్లగడ్డలో గౌడ కులస్తులకు మద్యం షాప్ కేటాయింపు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 28 పల్లె వెలుగు** ఆళ్లగడ్డలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గౌడ కులస్తులకు ఒక మద్యం శాపం కేటాయించినట్లు ఆళ్లగడ్డ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ విజయ్ కుమార్ తెలిపారు మంగళవారం ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులకు 10 శాతం రిజర్వేషన్ కింద దుకాణాలను కేటాయించామని తెలిపారు షాప్ కోసం డిపాజిట్ కింద రెండు లక్షలు చెల్లించాల్సి ఉంటుందన్నారు ఈ అవకాశాన్ని గౌరవిస్తూ ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు

## దేవాంగపురి లో 47.5 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించిన మంత్రి కొలుసు పార్థసారధి

**చీరాల చీఫ్ బ్యూరో జనవరి 28 పల్లె వెలుగు** చీరాల నియోజకవర్గ దేవాంగపురి గ్రామం నందు 47.5 లక్షలతో నిర్మించిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సి.సి రోడ్లు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ ృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రికొలుసు పార్థసారధి, జిల్లా కలెక్టర్ మురళి చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య బాపట్ల ఎమ్మెల్యే వేగసేన నరేంద్ర వర్మ లతో కలిసి రోడ్డును ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివ ృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ చైర్మన్ సజ్జ హేమలత వ్యాపారవేత్త బుచ్చేశ్వరరావు, చీరాల పట్టణం, చీరాల , వేటపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..



## జామియా సిరాజుల్ ఉలుం అరబిక్ కాలేజీ సందర్శన...



**వెలుగోడు జనవరి 28 పల్లె వెలుగు** వెలుగోడు పట్టణంలోని స్థానిక జామియా సిరాజుల్ ఉలుం అరబిక్ కాలేజ్ సందర్శించిన

మౌలానా ముష్తాఖ్ అహ్మద్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు ప్రభుత్వ వ్యవహారాల సలహాదారులు ఎం.ఏ మొహమ్మద్ షరీఫ్. మదరసా ఉపాధ్యాయులతో దువా చేయించుకున్నారు.

వారితో పాటు మద్రసా ప్రిన్సిపాల్ మహెబుబ్ రహిమాన్, అంజుమన్ ప్రెసిడెంట్ మోమిన్ రసూల్ ఆసార్ వజీర్ ఉస్మాన్ టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్ తో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..



## అక్రమ మద్యం పట్టివేత



**కొత్తపల్లి: జనవరి 28 పల్లె వెలుగు** అక్రమంగా మద్యం అమ్ముతుండా దాడులు చేసి పట్టుకున్నట్లు ఏఎస్ఐ వెంకటరామ నాయక్ మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలమేరకు మండలంలోని ఎదురుపాడు గ్రామపంచాయతీలోని మజారా గ్రామమైన జడ్డువారిపల్లెలో గ్రామానికి చెందిన కొండం పక్కిరాజు అనే వ్యక్తి తన ఇంటి సమీపంలో మద్యం అమ్ముతున్నాడు. అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలసి దాడులు చేశామని చెప్పారు. అందులో వ్యక్తి నుంచి 7 మద్యం బాటిల్లు స్వాదీనం చేసుకొని కేసునమోదు చేసుకున్నట్లు వెల్లడించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com